అశ్వవాహనంపై స్వామి విహారం

యశోద కృష్ణుడిగా శ్రీవారి దర్శనం



ధ్వజావరోహణ జరిపిస్తున్న పండితులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆశ్వయుజ మాస తిరుకల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం చక్రవారి-అవభృథోత్సవం భక్తులకు కనుల పండువైంది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని, శ్రీచక్ర పెరుమాళ్లను సింహాసనంపై ఉంచి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందనోదకం, సుగంధ



స్వామి వారికి హారతి ఇస్తున్న అర్చకులు

ద్రవ్యాల జలంతో శ్రీచక్రపెరుమాళ్లను అభిషేకించారు. స్వామి, అమ్మవార్లను అలంకరించి హారతులిచ్చారు. అభిషేక జలాలను భక్తుల శిరస్సులపై చల్లారు. రాత్రికి పూర్ణాహుతి, మౌనబలి, ధ్వజావరోహణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారు యశోద కృష్ణ అలంకారంలో దర్శనమిచ్చారు. గ్రామోత్స



వంలో భాగంగా అశ్వవాహనంపై విహరించారు. ★ కల్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకు చూర్ణోత్సవం, వసంతోత్సవం. రాత్రి 7 గంటలకు ద్వాదశ కోవెల ప్రదక్షిణ, పుష్పయాగోత్సవం ఉంటాయి.

న్యాయస్థానం కేసుల పరిష్కారానికి చర్యలు: కలెక్టర్



వెట్రిసెల్వి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ శాఖల్లో అపరిష్కృతంగా ఉన్న న్యాయస్థానాల కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టర్ విడిది కార్యాలయం నుంచి లోకాయుక్త, జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల సంఘం, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్, హైకోర్టు తదితర న్యాయస్థానాల కేసులపై జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లతో శనివారం దూర దృశ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ... రిట్ పిటిషన్లలో న్యాయస్థానాలిచ్చిన ఆదేశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో న్యాయస్థానం ధిక్కరణ కేసులు నమోదయ్యే అవకాశముందన్నారు. ఆ పరిస్థితి రాకుండా అధికారులు ముందుగా తీసుకున్న చర్యల నివేదికలు న్యాయస్థానాలకు సమర్పించాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ఆర్డీవోలు కె.అద్దయ్య, అచ్యుత్ అంబరీశ్, వాణి తదితరులు పాల్గొన్నారు.

శవాలకు కాళ్లొచ్చాయ్

ఏలూరు సర్వజన ఆసుపత్రిలో దందా

మృతదేహాల అపహరణలో కీలక సూత్రధారులెవరు?

ఆ మధ్య విడుదలైన ఏజెంట్ సాయిశ్రీనివాస ఆత్రేయ సినిమాలో లాగా ఇక్కడ శవాలను మాయం చేస్తున్నారు. వైద్య కళాశాలలకు గుట్టుగా అమ్మి లక్షలకు లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి సమయంలోనే దందా మొదలవుతుంది. మార్చురీ గేట్లు తెరుచుకుంటాయి. శవాలను అంబులెన్స్‌లో ఎక్కించి ఎవరికంటా పడకుండా తరలించేస్తున్నారు. ఏలూరు సర్వజన ఆసుపత్రి శవాగారంలో పరిస్థితి ఇదీ.

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే

ఈ నెల 8 రాత్రి శవాగారం వద్ద పనిచేస్తున్న ఓ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి చడీచప్పుడు కాకుండా అంబులెన్సులో శవాగారంలోని మృతదేహాన్ని బయటకు పంపించటంతో విషయం వెలుగుచూసింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కేంద్రం ఏలూరు సర్వజన ఆసుపత్రి మార్చురీకి నెలకు 30 నుంచి 40 మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తీసుకొస్తుంటారు. రోడ్డు ప్రమాదాల్లో మృతులు, ఆత్మహత్యలు, విపత్తుల్లో మృతులు ఇలా అనేకం వస్తుంటాయి. వీటికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు, బంధువులకు అప్పగిస్తుంటారు. ఈ క్రమంలో అనాథ, ఎవరూ గుర్తుపట్టని శవాలు మాత్రం మార్చురీలో ఉండిపోతాయి. కొద్ది రోజులు చూశాక ఎవరూ రాకపోతే పోలీసులు, మున్సిపల్ సిబ్బంది వాటికి దహన సంస్కారాలు చేస్తారు. వీటన్నిటికీ లెక్కలు పక్కాగా ఉంటాయి. సరిగా పట్టించుకోకపోతే పక్కదారి పడతాయి.

చెన్నైకు తరలించేస్తున్నారు.. ఏలూరు సర్వజన ఆసుపత్రిలోని కొన్ని మృతదేహాలను గుట్టుగా చెన్నై, ఇతర రాష్ట్రాలకు తరలించేస్తున్నారని తెలిసింది. ఈ నెల 8 రాత్రి మార్చురీ నుంచి బయటకు వెళ్లిన మృతదేహం కూడా అక్కడికే పంపించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది. గత ఏడాది కాలంలో ఎనిమిదిపైగా ఇలా దాటించారని ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడి నుంచి చెన్నై వెళ్లాలంటే అంబులెన్సుకే రూ.40 వేలు కిరాయి ఉంటుంది. ఈ లెక్కన ఒక్కో శవాన్ని రూ.లక్ష.. అంతకంటే ఎక్కువ ధరకు చెన్నైలోని ఓ మెడికల్ కళాశాలకు చేరవేస్తున్నారని తెలిసింది. ఈ వ్యవహారంలో మొన్న పట్టుబడిన మార్చురీ సిబ్బందితోపాటు అక్కడ పని చేస్తున్న ఒకరిద్దరికి సంబంధం ఉండే అవకాశాలు ఉన్నాయి. దీని వెనుక వైద్య కళాశాలకు సంబంధించి ఓ విభాగంలో బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తున్న ఒకరి పాత్ర కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

లోతుగా విచారణకు రంగం సిద్ధం..

మృతదేహాల మాయం నేపథ్యంలో వైద్యాధికారులు లోతుగా విచారణ చేపట్టనున్నారు. ఏలూరు సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకుడు సుధాకర్ అన్ని విషయాలపై ఆరా తీస్తున్నారు. ఇప్పటి వరకు మార్చురీ వద్ద ఉన్న రికార్డులను పరిశీలిస్తున్నారు. శ్మశానవాటిక, మున్సిపల్, పోలీసు రికార్డులు క్షుణ్ణంగా పరిశీలిస్తే లెక్కలన్నీ తేలిపోనున్నాయి. ఘటన వెలుగు చూసిన క్రమంలో ఆసుపత్రి శవాగారం వద్ద ప్రత్యేకంగా సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఇక నుంచి వివరాలన్నీ శవాగారం అసిస్టెంట్‌తోపాటు సెక్యూరిటీ సిబ్బంది వద్ద ఉన్న రిజిస్టర్లలోనూ నమోదు చేసేలా చర్యలు చేపట్టారు.



సందడంతా మాదే!



నిట్ తాడేపల్లిగూడెం ప్రాంగణంలో నిర్వహించిన టెక్రియా 2కే24 ముగింపు వేడుకల్లో శనివారం ఆటపాటలతో విద్యార్థుల సందడి ఇది.
- న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం

శుభ్రతతో ఆహ్లాద వాతావరణం



కోర్టు ప్రాంగణాన్ని శుభ్రం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్ తదితరులు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆహ్లాదకర వాతావరణంలో ఆరోగ్యంగా జీవించవచ్చని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్ అన్నారు. స్థానిక న్యాయస్థానం ప్రాంగణంలో పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బందితో కలిసి శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. శ్రమదానం చేసి పిచ్చిమొక్కలు, గడ్డి తొలగించారు. ఆయన మాట్లాడుతూ.. హైకోర్టు ఆదేశానుసారం న్యాయస్థానం ప్రాంగణాన్ని శుభ్రం చేశామన్నారు. న్యాయమూర్తులు మంగాకుమారి, సునీల్ కుమార్, శ్రీనివాసమూర్తి, బులి కృష్ణ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్, ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీతారామ్, గౌరవాధ్యక్షుడు విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఉద్యోగోన్నతి: డీఎంహెచ్‌వో

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బంది ఎవరైనా లంచాలు తీసుకున్నట్లు తెలిస్తే కఠిన చర్యలుంటాయని డీఎంహెచ్‌వో డాక్టర్ శర్మిష్ఠ హెచ్చరించారు. స్థానిక జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి కార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. 2019లో సచివాలయ ఏఎన్ఎంలకు ఉద్యోగోన్నతి పరీక్ష నిర్వహించామన్నారు. ఉత్తీర్ణులైన వారికి ర్యాంకు కార్డులు ఇచ్చామన్నారు. వాటి ఆధారంగా ఆర్వోఆర్ అనుసరించి 1087 మందికి ఉద్యోగోన్నతులు కల్పించామన్నారు. వారికి డీఎంహెచ్‌వో, జడ్పీ సీఈవో, డీపీవో, మున్సిపల్ కమిషనర్ సభ్యులుగా ఉన్న కమిటీ సచివాలయాలు కేటాయించిందని గుర్తుచేశారు. ఇటీవల ఉద్యోగోన్నతి జాబితాపై జరుగుతున్న ప్రచారమంతా అవాస్తవమని తేల్చిచెప్పారు. పారదర్శకంగా ఉద్యోగోన్నతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఇందుకు ఎవరైనా లంచం అడిగితే నేరుగా తనకు ఫిర్యాదు చేయొచ్చన్నారు. ప్రస్తుత అభియోగాలపై విచారణ చేపట్టాలని ఎస్పీని కోరామని డీఎంహెచ్‌వో వెల్లడించారు.

అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి

భాజపా రాష్ట్ర బాధ్యుడు



సిద్ధార్థనాథ్ సింగ్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యేలు ధర్మరాజు, శ్రీనివాస్

చేబ్రోలు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: కేంద్రంలో నరేంద్రమోదీ.. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేతృత్వంలోని ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథాన దూసుకెళుతోందని భాజపా రాష్ట్ర బాధ్యుడు సిద్ధార్థనాథ్ సింగ్ అన్నారు. చేబ్రోలు సచివాలయం-1లో కేంద్ర పథకాల అమలు తీరుపై శనివారం లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. అన్నదాతలకు పెట్టుబడి సాయంగా పీఎం-కిసాన్ పథకం కింద ఏటా రూ.6 వేలు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాలకిచ్చే రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచామన్నారు. అంతకుముందు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఉత్తమ రైతులు పరిమి సత్యనారాయణ, యర్రా నరసింహారావును సత్కరించారు. చేబ్రోలులో రైల్వే గేటు వద్ద ఆర్వోబీ నిర్మించాలని స్థానికులు సిద్ధార్థనాథ్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఉంగుటూరు, కైకలూరు ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, కామినేని శ్రీనివాసరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌కిశోర్, నాయకులు శరణాల మాలతీరాణి, కృష్ణప్రసాద్, నిర్మలా కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

భీమడోలులో చిరుత కలకలం



చిరుత కాలి గుర్తులను పరిశీలిస్తున్న అటవీ, పోలీసు అధికారులు

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలు కూడలి ప్రాంతంలో శనివారం రాత్రి చిరుత సంచారం కలకలం రేపింది. కూడలి సమీప ద్వారకాతిరుమల మండలంలోని ఎం.నాగులపల్లి శివారు అందనాలమ్మ గుడి(చెరువు) ప్రాంతంలో తిరుగుతున్న చిరుతను స్థానికులు గుర్తించారు. వెంటనే అటవీ, పోలీసు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలికి చేరుకొని కాలి గుర్తులను పరిశీలించారు. చిరుత సంచారాన్ని పోలీసులు నిర్ధారించారు. భీమడోలు మండలం పోలసానిపల్లి, సూరప్పగూడెం, అర్జావారిగూడెం, అంబరుపేట, ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి పరిసరాల్లో తిరిగే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. భీమడోలు సీఐ విల్సన్, ఎస్సై వై.సుధాకర్ తమ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.

ముగ్గురు కాల్‌మనీ నేరస్థుల అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ ప్రతాప్ శివకిశోర్

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అధిక వడ్డీలకు అప్పులివ్వడం.. సకాలంలో నగదు ఇవ్వకపోతే బాధితులను బెదిరించడం.. ఇళ్లలోకి దౌర్జన్యంగా ప్రవేశించి మహిళలను లైంగిక వేధించడం.. తదితరాలకు పాల్పడుతున్న ముగ్గురు కాల్‌మనీ నేరస్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ వివరాలు వెల్లడించారు. సత్రంపాడు టెలికాంనగర్‌కు చెందిన మేడపాటి సుధాకర్‌రెడ్డి కొన్నాళ్లుగా నగర పరిసర ప్రాంతాల ప్రజలకు అధిక వడ్డీలకు అప్పులిస్తున్నాడు. తిరిగి నగదు వసూలు చేసే క్రమంలో వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడు. ఇంట్లోని మహిళలను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు. బాధితుల ఇళ్లలోకి వెళ్లి ద్విచక్ర వాహనాలు, ఏసీలు, ఇతర విలువైన సామగ్రి ఎత్తుకెళ్లేవాడు. ఇతడికి మరికొందరు సహకరించేవారు. ఈ ముఠాపై ఏలూరు ఒకటి, రెండు, మూడో పట్టణ పోలీసు స్టేషన్లతోపాటు టి.నరసాపురం, ముసునూరు స్టేషన్లలో ఏడు కేసులు నమోదయ్యాయి. వీరిపై నిఘా ఉంచిన పోలీసులు ప్రధాన నిందితుడు మేడపాటి సుధాకర్ రెడ్డి, అతడి అనుచరులు అల్లాడ లావణ్య, తూర్పుగోదావరి జిల్లా అనపర్తికి చెందిన వీరమల్ల రాజేశ్‌ను శనివారం అరెస్టు చేశారు. ఈ కేసులో ఇప్పటికే గూడవల్లి విద్యాసాగర్, మహ్మద్ అఖిల్ రెహ్మాన్ అరెస్టు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, డీఎస్పీ శ్రావణ్ కుమార్, సీఐలు, ఎస్సైలు, సిబ్బందిని ఆయన అభినందించారు.

EENADU Classifieds

AGRI BUSINESS

NURSERY

15,000 Sft. లీజుకు అందుబాటులో ఉంది లేదా పాలీహౌస్ వ్యాపారం చేయుటకు ఆసక్తి గలవారు కావాలి. 2,500 Sft. లో నిర్మించిన పాలీహౌస్, నీరు మరియు విద్యుత్ అందుబాటులో ఉంది. జమ్మికుంట (కరీంనగర్ జిల్లా). 93470 18258.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

AP ప్రభుత్వంచే ఆమోదం పొందిన ఇసుక లారీ / ట్రాక్టర్లకు GPS అమ్మేందుకు డీలర్లు కావలెను.
కంపెనీ వారి సంప్రదింపు నంబర్లు:
Volty IoT Solutions
8367307070
9666841234

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజ్ వర్క్స్ ★25 సం॥ల అనుభవం ★5 సం॥ల గ్యారంటీతో వర్క్స్ చేయబడును. ★బాత్‌రూమ్ లీకేజికి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 94940 02285, 99516 07504.

FINANCIAL SERVICES

Big Dairy farm Loan, MSME, Business, PMEGP, Mudra (CGTSME). 100% Housing Mortgage Takeover. Private Finance on Buildings, Layouts, Lands Personal Loans. ✆ 70324 93394.

ఖాళీ స్థలాలపై లోన్స్ / హోమ్ లోన్స్ / ప్రాపర్టీ లోన్స్ / బిజినెస్ లోన్స్ / పర్సనల్ లోన్స్ చేయబడును. సిబిల్ అవసరం లేదు. సంప్ర: ✆ 73968 33074.

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ కంట్రోల్ ★25 సం॥ల అనుభవం. 5 సం॥లు గ్యారంటీతో ★వాసనలేని ★ మరకలు పడని బేయర్ కెమికల్స్‌తో ★ చెదలు, బొద్దింకలు నివారణ. ✆ 94940 02285, 99516 07504.

PEOPLE CARE

విష్ణుప్రియ హోమ్‌కేర్ సర్వీస్ - రిలయన్స్ బంక్ వెనుక భీమవరం. పెద్ద వయస్సు వారికి, బెడ్ మీద ఉన్న పేషెంట్లకు సేవాభావంతో పనిచేయుటకు, బేబీ కేర్, వంటపని నమ్మకం కలిగిన వర్కర్స్ పంపగలము. ✆ 77939 85552, 95730 63504.

శ్రీవిష్ణు హోమ్‌కేర్ సర్వీస్, పైడిపర్రు-తణుకు పెద్ద వయస్సు వారికి, బెడ్ మీద ఉన్న పేషెంట్లకు సేవాభావంతో పనిచేయుటకు బేబీకేర్, వంటపని సేవలు అందించుటకు ఆడ-మగ వర్కర్లు కలరు. D. విష్ణు. Cont: 99084 45991, 90594 88878.

REAL ESTATE

తాడేపల్లిగూడెంలో రిలయన్స్ స్మార్ట్ ప్రక్కన ఏలూరు రోడ్డుని ఆనుకుని ఉన్న 720 గజాల స్థలం మరియు Shopping కాంప్లెక్స్ అమ్మకానికి కలదు. Contact: 99630 28242, 94401 04800.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 93999 55545.

FLAT FOR SALE

ఏలూరు మినీబైపాస్ K.K. రాజు గ్రీన్ సిటీలో గ్రీన్ స్పేస్ అపార్ట్‌మెంట్ నందు తూ॥పే॥ గల 2 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1461 Sft, 1323 Sft) అన్ని వసతులతో అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. కబోర్డ్స్, హోమ్ ఆటోమిషన్. ✆ 95252 83848.

ఏలూరు శాతవాహననగర్ జ్యూట్‌మిల్లు వారి ఇంటి వెనుక ప్రశాంతి అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ నం. 205, 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 98481 33300.

ఏలూరు తంగెళ్ళమూడి, మావయ్యగారితోట సూర్య కళ్యాణ మండపం ప్రక్కన పార్వతి ప్యారడైజ్ నందు 1200 Sft 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 94401 88188, 95539 66666.

భీమవరం మునిసిపల్ ఏరియా, నరసయ్య అగ్రహారం, FCI Colony, BJP ఆఫీసు దగ్గరలో శ్రీసాయి నిలయము నందు 2వ అంతస్తులో ఫ్లాట్ నెం. సి-1 బ్యాంకువారిద్వారా అమ్మకమునకు కలదు. ✆ 82977 37335, 79939 38453, 99598 31538.

తణుకు నరేంద్ర సెంటర్‌లో 2BHK 1100 sft అపార్ట్‌మెంట్ ఫ్లాట్ (24/7 CC TV & సెక్యూరిటీ), కార్ పార్కింగ్, రూ. 35 లక్షలు. 20 గజాలు రిజిస్ట్రేషన్. సెల్: 88975 31977, 93904 57276.

పాలకొల్లు ఛాంబర్స్ కళాశాల వెనుక పూలపల్లి పరిధిలో అన్ని సౌకర్యాలు గల 2 బెడ్ రూమ్ ఫ్లాట్ అమ్మబడును. పాఠశాలలు, ఆసుపత్రులు, టౌన్ షిప్పుగా అభివృద్ధి చెందినచోట గలదు. కప్పు బోర్డులు, విద్యుత్ పరికరాలు గలవు. కాంటాక్ట్ సెల్: 98482 11134, 99494 15035.

భీమవరం, 2 టౌన్, సుబ్బారాయుడు గుడి వెనుక, గృహప్రవేశమునకు సిద్ధముగా, పడమర ఫేస్, శశాంక్ ఎన్‌క్లేవ్ నందు ప్రీమియం 2 BHK ఫ్లాట్స్ (1350 S.Ft) అమ్మబడును. ✆ 92466 32666.

HOUSE FOR SALE

నివాస భవనం అమ్మకం
1. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, కడకట్ల ఏరియా, ఆర్. ఎస్. నెం. 140/7బి లోని 320 చ॥గ॥ల స్థలం అందు గల భవనం. (ఆస్తి ఐడి : SBINJAIKISAN002)
2. ఆర్.ఎస్.నెం. 201/5 లోని 126 చ॥గ॥ల స్థలం అందు గల క్రింది, మొదటి, రెండవ అంతస్తులతో కూడిన భవనం బ్యాంక్ వేలం ద్వారా అమ్మకం. (ఆస్తి ఐడి : SBINJAIKISAN004)
Visit website : www.ebkray.in
98660 27578
91609 49910

ఏలూరు RR పేట చింతచెట్టు వీధిలో అన్నిసదుపాయాలతో 6 డబుల్ బెడ్‌రూం పోర్షన్ల తూ॥పే॥ 3 అంతస్తుల బిల్డింగ్ 150 గజాల ఖాళీ స్థలంతో మొత్తం 361 గజాలు అమ్మబడును. సంప్ర॥ ✆ 99591 11694.

ఏలూరు బీడీ కాలనీ క్రాంతినగర్‌లో ఉ॥పే॥లో 150 చదరపు గజాల్లో గల న్యూ 2 BHK ఇండిపెండెంట్ హౌస్‌లు రెండు అమ్మకమునకు కలవు. ✆ 90630 30268.

ఏలూరు శనివారపుపేట దుగ్గిరాల మెయిన్‌రోడ్డుకి అతి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్ / వెస్ట్ ఫేసింగ్‌తో అమ్మకం. ✆ 9948847689, 9553511126.

తణుకు- గర్ల్స్ హైస్కూల్ దగ్గర ఉత్తరం పడమర కార్నర్ బిట్ 143 చ॥గ॥లో ఉన్న 3 స్టైయిర్స్ బిల్డింగ్ అమ్మకం. రేటు 95 లక్షలు. 50 లక్షలు పైన లోన్ వస్తుంది. ✆ 94901 05646.

పాలకొల్లు రంగమన్నారుపేటలో 190 గజాలు రెండు అంతస్తుల సౌత్, వెస్ట్ ఫేసింగ్ గల బిల్డింగ్ అమ్మబడును. కాంటాక్ట్: 9849133591

Rjy, బొమ్మూరు నేతాజీనగర్‌లో S/W కార్నర్ 117 చ॥గ॥లలో G+1 కొత్త బిల్డింగ్ కార్ పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 98663 31213, 94948 45474.

ఏలూరు చొదిమెళ్ళ RTO ఆఫీస్ NRB గోల్డెన్ సిటీలో ఈస్ట్ ఫేసింగ్ 134 చ॥గ॥ G+2 న్యూ బిల్డింగ్ రెడిటూ ఆక్యూపై అమ్మకము. ✆ 99629 92251.

అత్తిలి గ్రామంలో డోర్ నెంబర్ 16-17, బ్యాంకు వీధి, బంగారయ్య గారి ఇంటిపద్ద 306 చదరపు గజాలలో నిర్మించిన (బండి సత్యనారాయణమూర్తి గారి ఇల్లు) 2 BHK, 3 ఫ్లాట్స్ ఉన్న ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకమునకు కలదు. Cont: ✆ 98660 15705, 94918 65636.

ఏలూరు, తంగెళ్ళమూడి (క్రాంతినగర్)లో 165 చ॥గ॥లలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ పడమర, ఉత్తరం కార్నర్ బిల్డింగ్ DTCP అప్రూవ్డ్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆ 79893 11996.

LAND FOR SALE

LAND FOR SALE
ద్వారకా తిరుమల కు 4 K.M దూరంలో
ఏలూరు - కామవరపుకోట రోడ్ నుండి వయా వడ్లపల్లి to వెంకట కృష్ణాపురం రోడ్ ఫేసింగ్, గుండుగొలను గుంట పంచాయితీ, 16 ఎ॥ 50 సెంట్లు పామాయిల్, కొబ్బరి మరియు కోకోతోట, పుష్కలమైన నీరు, 2 బోర్లు, డ్రిప్, సర్వెంట్స్‌కు వసతి గల భూమి 2/3/4/5 ఎకరాలుగా కూడా అమ్మబడును. ఫెన్సింగ్ మరియు గేట్స్ కలవు. సీరియస్ పార్టీస్ మాత్రమే సంప్రదించగలరు.
వి. ప్రభాకర్
Ph/ WhatsApp No: 94405 24616

భీమవరం మండలం (శ్రీరామపురం (వెంప) గ్రామం) చేపలు/ రొయ్యలు చెరువు అమ్మకమునకు. 12 ఎకరాలు జిరాయితీ, 6 ఎకరాలు పట్టా భూమి కలదు. రహదారి మరియు కరెంట్ సౌకర్యం కలదు. Contact: 9490172445.

పశ్చిమగోదావరి జిల్లాలో 10 ఎకరాలు పామాయిల్, 10 ఎకరాలు వరి పొలం, 5 ఎకరాలు కోకో కొబ్బరి పొలములు అమ్మకం. సంప్ర॥ ✆ 95159 24369, 97042 01159.

PLOT FOR SALE

Jangareddy gudem 3200 sq.yds for sale (town, main road bit). Ph: 7337335254

స్థలములు అమ్మకం
1. తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లి గ్రామంలో ఎ.2.72 సెంట్లు లేదా 13164.80 చ॥గ॥ల స్థలం. (ఆస్తి ఐడి : SBINJAIKISAN001)
2. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, 10వ వార్డు, ఎల్.పి.నెం.374/86, ప్లాట్ నెం.17 లోని 361.66 చ॥గ॥ల స్థలం బ్యాంక్ వేలం ద్వారా అమ్మకం.(ఆస్తి ఐడి : SBINJAIKISAN003)
Visit website : www.ebkray.in
98660 27578
91609 49910

ఏలూరు- శాంతినగర్ 6 వ రోడ్‌లో 256 గ॥లు టెలికాం నగర్‌లో 221 గ॥లు, చొదిమెళ్ళ RTO ఆఫీస్ వద్ద 300 గ॥లు అమ్మకము. ✆ 90007 51188.

కాకినాడ 100అ. ఏడిబి రోడ్డు మీద, అచ్చింపేట జం. టు లైటుహౌస్ దారిలో, 3పక్కల రోడ్లుతో, సంస్థలకు అనువుగా మంచి 1345 చ.గ. వాణిజ్య స్థలం అమ్మకానికి కలదు. Ph: 9347073899.

తాడేపల్లిగూడెం, వార్డు నెం: 32, అడపా వారి వీధి, హాస్పిటల్ ఎదురుగా, 50 అ॥ సిమెంట్ రోడ్డు ఫేస్‌తో, కాలేజీలు / అపార్ట్‌మెంట్స్ / హాస్పిటల్స్‌కు అనువైన 1200 చ॥గ॥ స్థలం అమ్మబడును. గ॥ 29,000/-. ✆ 96428 99979.

ఏలూరు కొత్తపేట దాసరివారి వీధిలో ఈస్ట్ ఫేస్ 158 గ॥లు, సౌత్ ఫేసింగ్ 7.5 గ॥లు మొత్తం 165.5 గ॥లు స్థలం అమ్మకము. ✆ 63093 70495, 77939 74822.

పగోజి తణుకు సడిపొట్లులో గ్రూప్ హౌస్‌లకి అనువైన 292 గజాల ఇళ్ల స్థలం రైల్వే స్టేషన్ రోడ్డుకి దగ్గరలో అమ్మకం డైరెక్ట్ ఓనర్ 8121460643, whatsapp 8333839898

భీమవరం నుండి పాలకొల్లు హైవే రోడ్డు ప్రక్కన, లంకలకోడేరు గ్రామ పంచాయితీ జిల్లా పరిషత్ పాఠశాల ఎదురుగా గల వెంచర్లో ప్లాట్ అమ్మకానికి కలదు. Ph: 9000966096

కె.సావరం రోడ్డులో భారతీ కాన్వెంట్ ఎదురుగా 262 చ॥గ॥, 500 చ॥గ॥ స్థలాలు అమ్మబడును. వివరాలకు ✆ 92472 27391, సంప్రదించండి.

197 yd వెస్ట్, సౌత్ కార్నర్ స్థలం అమ్మకం, P.No. 520 App-mills ఎప్లాయిస్ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ కొలమూరు గ్రామం రాజమండ్రి. Ph: 9849201511.

ఏలూరు, తూర్పువీధి, ఏడు కాల్వల రోడ్డు సెంటర్, కనకదుర్గమ్మ గుడి ప్రక్కన సుమారు 230 చ.గ. ఉత్తర ముఖ స్థలము అమ్మబడును. cell: 94411 10244, 89196 35702.

ఏలూరు కోడేలు రోడ్డులో ఇళ్ళ మధ్యలో నున్న 261 చ.గ. స్థలం చ.గ. 7,200/- అమ్మబడును. ఇన్వస్ట్‌మెంట్‌కి బాగుంటుంది. గవర్నమెంట్ రేటు 12,000/-. సంప్ర॥ 94946 20620.

భీమవరం (చిన అమిరం) నందు JP మెయిన్ రోడ్‌కు అతి దగ్గరలో HDFC బ్యాంకు ఎదురుగా, SBI ATM పక్క వీధిలో 342 చదరపు గజములు లేదా 7 సెంట్లు ఇంటి స్థలము (House site) అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించవలసిన నంబర్: 7899423948 లేదా 8073089747.

తాడేపల్లిగూడెం, 5 వ వార్డు రామారావుపేట బ్యాంక్ కాలనీ రోడ్, రామాలయం ఎదురుగా 300 చ॥గ॥ల స్థలం అమ్మకంనకు కలదు. (No మీడియేటర్స్) ✆ 9381785792, 9959275014.

ఏలూరు, ఎర్రకాల్వ మేడ నందు పడమర వీధిలో 76 గజాల ఉత్తరం, పడమర ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. పంపుల చెరువు రోడ్, కమ్ముల బాలాగారి సందు ✆: 99481 97807: 94935 85777.

ఏలూరు శనగపప్పు బజార్ మెయిన్‌రోడ్ కమర్షియల్ బిట్ సుమారు 150 గజాలు అమ్మకం. Cont: 70952 80966.

రాజమండ్రి చుట్టుపక్కల, కొంతమూరు, కోలమూరు, పాలచర్ల, దివాన్‌చెరువు, బొమ్మూరు, గాడాలమ్మ నగర్, GPR, Janachaitanya, RK, SVL Nagar మొదలగు అన్ని పంచాయితీ సైట్స్ కొనబడును. ✆ 94905 43710.

తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ భీమవరం రోడ్‌లో మూసేసిన IOCL పెట్రోల్ బంక్ వెనుక తూ॥పే॥ గల 222.5 చ॥గ॥ స్థలం అమ్మబడును. సంప్ర॥ ✆ 63001 23559.

తణుకు రైల్వే, బస్ స్టేషన్ దగ్గరలో ఉ॥ఫే, తూ॥పే 148 చ॥గ స్థలం అతి తక్కువ ధరకే అమ్మకం. సం॥ సెల్: 97049 14690, 94418 66179.

BHIMAVARAM PLOT FOR SALE
Commercial Plot Heart of the Town, 13 Cents, Ideal for Shopping Complex, Hotel, Hospital Etc.
Mobile: 91541 57500

COMMERCIAL SPACE FOR SALE

ఏలూరుజిల్లా ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి గుడి నుండి 1Km. 2 ఎ- 25 సెంట్లు Land for Sale. ✆ 83338 06524, 95336 64222.

SHOP FOR SALE

Hanuman Junction 3 Shops for Sale or Rent - Main Road Facing and Recent Construction. Eluru Road Ganapathi Complex. Very Convenient for Shops and Offices. ✆ 98661 23491.

LEASE/ RENT

పొలము లీజుకు ఇవ్వబడును
రాజానగరం, మురారి నందు హైవేని ఆనుకుని 5 ఎకరముల పొలము కమర్షియల్‌కి లీజుకి ఇవ్వబడును.
85005 23456

LEASE/ SALE

హైదరాబాద్ ఇబ్రహీంపట్నంలో చేపల చెరువుకు అనువైన మంచినీటి వసతి గల 25 ఎ॥ భూమి లీజు/ అమ్మబడును. Ph: 9037774333

AGRICULTURE LANDS

ఏలూరుకు 15 కి.మీల సమీపంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న గుండుగొలను గ్రామంలో నీరు విద్యుత్ రహదారి సదుపాయాలు గల్గిన 8.10 ఎకరాల వ్యవసాయ భూమి ఎకరానికి 45-50 లక్షలకు గానూ అమ్మకమునకు కలదు. ఆసక్తిగల కొనుగోలుదారులు 9494384384 నెంబరుకు తమ పేరు SMS చేయగలరు. అమ్మకందారు 3-4 గంటల్లో మిమ్మల్ని సంప్రదించగలరు.

TO LET

భీమవరం శ్రీరామపురం ఈస్ట్ ఫేసింగ్ శ్రీ రామ్ పోర్షన్ మంచి గాలి వెలుతురు, మున్సిపల్ వాటర్, పూర్తిగా వాస్తు గల 1 నవంబర్ నుండి. Ph: 9395515389.

COMMERCIAL

Commercial Hospital Building For Rent Near Old Bus Stand Eluru. Ph: 9848112379, 8106799778

ఏలూరు పడమర వీధి జానకి స్ట్రీట్‌లో 842 చదరపు అడుగులు గ్రౌండ్ ఫ్లోర్, మొదటి ఫ్లోర్ అద్దెకు కలదు. సంప్ర॥ 74161 87745.

అద్దెకు హాస్టల్ భవనము కావలెను
భీమవరం పరిసర ప్రాంతాలలో సూర్యమిత్ర ఎగ్జిమ్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ నందు పనిచేయు కార్మికులకు వసతి నివాసం కొరకు 100 పడకలు కలిగిన హాస్టల్ / వసతి భవనం అద్దెకు కావలెను, ఆసక్తి కలిగిన వారు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
Contact No.: 98485 44344, 98485 41117

ఏలూరులో షాపులు అద్దెకు
సత్రంపాడు సోనోవిజన్, టాటా షోరూమ్ ఎదురుగా 18.5 అడుగుల వెడల్పు X 28 అడుగుల పొడవు గల (మూడు షాపులు) విడివిడిగా/ మొత్తముగా అద్దెకు ఇవ్వబడును.
✆ 86551 58309

ఏలూరు RR పేట ఓల్డ్ జయంత్ డయోగ్నోస్టిక్ బిల్డింగ్ గ్రౌండ్ + ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగ్ ఆఫీసులకు, హాస్పటల్స్‌కు అద్దెకు. ✆ 94919 67359, 94411 71997.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
CLASSIFIEDS

TO-LET
భీమవరం పోలీస్‌బొమ్మ సెంటర్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ 2200(Sqft), 1st ఫ్లోర్ 2750(Sqft), కలది బ్యాంకులకు వ్యాపారసంస్థలకు రెస్టారెంట్స్‌కి అద్దెకు కలదు.
Cont: 97047 82782, 94408 44081

JOBS

Wanted MBBS Duty Doctors, Homeopath (BHMS) Doctors, OT Technician and Nursing Staff for Renowned Hospital in Palakolu. Contact: 94938 47988.

Wanted Staff. Collection Executives:4 Salary 12000 + Inc, Accountant Male/Female:1 Salary 15000, Cashier Male/Female:1 Salary 12000. Eluru: 99490 79797, 93927 65859.

Wanted Marketing Executives Freshers Male, Office Executives Freshers Female. Contact: 94406 20624, 63051 99989.

Wanted: 1.Technical Persons for Solar & Industrial RO Plant. Q.: B.Tech. EEE/ Mech., ITI, Exp.: atleast 2 Yrs. Sal.: 13K to 20K based on Exp. 2)Marketing Executives for Aquaculture. Q: MBA Exp.: atleast 2 Yrs. Exp. in Aquaculture Marketing. Good Communications skills. Sal: Min 15K & based on Exp. Age: 22 to 23 Yrs. Job location any where AP. Email: lokesh@geekayhatcheries.com . Ph.: 7093889906.

Wanted Electrical Engineers Qualified By ITI, Diploma or B.Tech Electrical Engineering Exp:0-10 Years, Place of Work East+ West Godavari Dist. Attractive Salary. Contact: 79950 50571 or Send Resume to gvsprojects.hrvij@gmail.com.

Wanted Mobile/ QR Code Users Data Collectors. Sal: 9K to 15K. No Calls. Only Whatsapp Your Name & Location to ✆ 73824 00366.

అర్జెంటుగా కావలెను. ఏలూరులోని ప్రముఖ ఆక్వా ల్యాబ్‌లో పనిచేయుటకు టెక్నీషియన్స్- 5, B.Sc., (BZC) 2/3 Y. Exp. మరియు సీనియర్ అకౌంటెంట్స్- 2, 4/5 Y. Exp. వారు కావలెను. కాంటాక్ట్: 80744 65098.

హైదరాబాద్, ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు అనుభవం గల ఆయాలు, పురుషులు/ స్త్రీలు కావలెను. భోజన వసతి కలదు. ఫోన్: 9912389555, 9949316903.

అమెరికా వీసా కలిగివుండి 40 సం॥ నుండి 53 సం॥లోపు గలవారు బాబుని చూసుకొనుటకు నాని (Nany) కావలెను. సంప్ర: ✆ 76599 26564.

హైదరాబాద్‌లో ఇంటి, వంటపని చేయుటకు 2-5 సం॥ల అనుభవం &వ.25-40 సం॥ లోపు, ఏ బాదరబందీలేని వంటమనిషి కావలెను. జీతం+వసతి+భో॥ ఫ్రీ. Ph: 9491798712

ఏలూరులో కనకదుర్గఫైనాన్స్ యందు వర్క్‌చేయుటకు కలెక్షన్ మేనేజర్, రికవరి ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 91000 77173, 94937 27221.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్స్, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

సుబ్బయ్య హోంకేర్ సర్వీస్ Hyd లో శ్రీమంతుల ఇండ్లలో ముసలి వారికి సేవచేయుటకు, ఇంటి/వంటపని, పిల్లలను చూసుకొనుటకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు. ✆ 9059654333, 9059754333.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

జంగారెడ్డిగూడెం, శెట్టి జ్యూయలర్స్‌లో సేల్స్ (M/F) వ॥ 18-25 సం॥లోపు ఉ: 10th, ఇంటర్, జీతం 15,000/- పెంచబడును. ఆఫీస్ బాయ్ - జీతం 10,000. ✆ 08821 - 224217.

హైదరాబాద్‌లో ప్రముఖ సంస్థలో పనిచేయుటకు మెకానికల్ ఇంజినీర్స్, పాలిటెక్నిక్, ITI చేసిన అభ్యర్థులు కావలెను. వసతి సదుపాయం కలదు. ✆ 94913 04689.

భువనగిరి ప్రాంతంలో Farm House లో పనిచేయుటకు మరియు వ్యవసాయ పనులు, పశువుల పనులు చేయుటకు ముగ్గురు దంపతులు కావలెను. నూతనంగా నిర్మించిన Labour గదులు కలవు. సంప్రదించండి P. మోహన్‌రెడ్డి. Ph: 8008677330.

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP మంచానున్న వృద్ధులు, పేషెంట్లను బేబీకేర్ ఇంటి/వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

తూ.గో. జిల్లా నిడదవోలు శంకరాపురంలోని మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో దివ్యాంగుల సేవ చేయడానికి హెల్పర్ జీతం: రూ. 12,000/-. వంట సహాయకులు జీతం: రూ. 12,000/- కావలెను. ఉచిత భోజన, వసతి కలదు. సంప్ర॥ ✆ 94933 08199, 94409 42148.

ఏలూరులో గల ఎలక్ట్రికల్ ట్రక్కు ఆటోకి డ్రైవర్ మరియు సరుకులు డెలివరి ఇవ్వగల డ్రైవర్ కావలెను. సంప్ర॥ ✆ 89784 89195, 94401 88195.

Fresh Choice కంపెనీ విస్తరణలో భాగంగా ప్రతి పెద్ద పట్టణములో TSI / Van Salesman అపాయింట్ చెయ్యుతలచేరు. Electrical Auto Driving వచ్చిన వారికి ప్రాధాన్యత కలదు. సంప్ర : 7738351695.

హోమ్ నర్సింగ్ కొరకు నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్, కేర్‌టేకర్స్ కావలెను. జీతం 15-25 వేలు, భోజనం + వసతి కల్పించబడును. వైజాగ్. ఫోన్ : 7386029595

ఏలూరులో విజయ వాచ్ & ఎలక్ట్రానిక్స్ షాపు నందు పనిచేయుటకు హెల్పర్స్, టెక్నీషియన్స్, సేల్స్‌మెన్స్ కావలెను. సంప్ర॥ ✆ 99485 44444.

లేడీస్ హాస్టల్‌లో పనిచేయుటకు భార్యభర్త కావలెను. రూమ్, భోజనం ఫ్రీ. జీతం 15,000. 50-60 మంది పిల్లలు హాస్టల్, మణికొండ HYD. సం॥ 77949 46519.

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96402 58899, 96404 68899.

దక్షిణ భారతదేశంలో ప్రముఖ చేపల రొయ్యల తయారీ ISO సర్టిఫైడ్ కంపెనీకి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం; కైకలూరు; ఆకివీడు; గణపవరం హెడ్ క్వార్టర్స్‌గా మా ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల పురుష అభ్యర్థులు కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం & అలవెన్సులు ఇవ్వబడును. 2 వీలర్ తప్పనిసరి. సంప్రదించండి. Ultra Tech Minerals, Guntur. Mail: ultratechminerals.gnt@gmail.com, Ph: 98482 45626 & 95733 08158. గమనిక: ఆక్వారంగంలో అనుభవం కల్గిన అభ్యర్థులు మాత్రమే సంప్రదించవలెను.

AA కెరీర్ కన్సల్టెన్సీ ఉద్యోగ అవకాశాలు. రాష్ట్రం & ఇతర ప్రదేశాలలో, M/F, Age 20+, స్కిల్ / Un Skill. Call: 8019520131, WhatsApp: 9492250607.

భీమవరంలో ప్రముఖ కోచింగ్ ఇనిస్టిట్యూట్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర: 90305 26489.

ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. FMCG వాళ్ళకి ప్రాధాన్యత Salary: 12000 TA, DA Available. Ph. No: 77804 42785.

WANTED
భీమవరంలో ప్రముఖ బట్టల షోరూంలో (సాంప్రదాయ కలెక్షన్స్) పని చేయుటకు ఈ క్రింద స్టాఫ్ కావలెను.
అనుభవం కలిన ట్యాలీ డేటా ఎంట్రీ ఆపరేటర్ కావలెను
ఆకర్షణీయమైన జీతం
Cont. 70197 57404

FACULTY/ TEACHERS

B.Tech, Diploma నందు ఎలక్ట్రికల్ మెకానికల్ చదివిన అభ్యర్థులు శ్రీరాఘవేంద్ర ITI భీమవరంలో టీచర్‌గా పనిచేయుటకు కావలెను. ✆ 94408 44990.

ACCOUNTING

Urgently Required Senior Accountant For Suryamitra Exim Pvt Ltd Bhimavaram, AP Salary starts from 35K. Contact: 9032563218

HOSPITALITY

Hotel Vijaya Residency Anakapalle requires experienced Operations Manager. Hotel experience compulsory. Contact: 7032661722.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎటీ డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.10 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

పోలవరం గట్లకు అక్రమార్కుల తూట్లు



కంసాలిగుంటలో తవ్వకాలు జరిగిన ప్రాంతం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: పోలవరం కుడి కాలువ గట్లను అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. రాత్రివేళ యథేచ్ఛగా మట్టి తవ్వేస్తున్నారు. ఉంగుటూరు మండలం కంసాలిగుంటలో శుక్రవారం రాత్రి నల్లమాడుకు చెందిన ఇద్దరు నాయకులు కాలువ గట్టుపై యంత్రంతో మట్టి తవ్విస్తూ లారీల్లో తరలిస్తున్నారు. ఈ మట్టితో నల్లమాడులోని ప్రైవేటు భూమికి మెరక చేస్తున్నారు. భూ మార్పిడి చేయకుండా మెరక చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాజకీయ పలుకుబడి కారణంగా అధికారులు నోరు మెదపడం లేదని వారు పేర్కొంటున్నారు. ఇన్‌ఛార్జి తహసీల్దారు వై.పూర్ణచంద్రప్రసాద్‌ను వివరణ కోరగా.. మట్టి తవ్వకాలపై నిఘా పెడతామన్నారు. దాడులు చేసి యంత్రాలు, వాహనాలను స్వాధీనం చేసుకుంటామని ఆయన తెలిపారు.

పిల్లలకు రుచికర భోజనం అందించండి



ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న రత్నప్రసాద్

ఏలూరు విద్యా విభాగం, టూటౌన్- న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద పిల్లలకు శుచి, రుచికర భోజనం అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ సూచించారు. స్థానిక సుబ్బమ్మదేవి, గాంధీనగర్ నగర పాల కోన్నత, శనివారపుపేట జడ్పీ ఉన్నత, సత్రంపాడు, వట్లూరు ప్రాథమిక పాఠశాలలను శనివారం తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి, ఆహార పదార్థాలను రుచి చూశారు. సత్రంపాడు ఉన్నత పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలవకుండా చూడాలని ప్రధానోపాధ్యాయుడ్ని ఆదేశించారు. ఆయన వెంట న్యాయవాదులు కె.కృష్ణారావు, పి.వెంకటేశ్వరరావు, జీవీ భాస్కర్, ఎ.గంగాభవాని తదితరులున్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 254 చికెన్ స్కిన్‌లెస్ - 264.

పోలీసు కుటుంబాలను ఆదుకుంటాం: ఎస్పీ



చెక్కు అందిస్తున్న ప్రతాప్ శివకిశోర్

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: పోలీసు కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ అన్నారు. స్థానిక పోలీసు ప్రధాన కార్యాలయంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎస్సై రామ చంద్రరావు సతీమణి వెంకటేశ్వరమ్మకు కార్పస్ ఫండ్ నుంచి రూ.లక్ష చెక్కు శనివారం అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు కుటుంబ సభ్యులు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని కోరారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
టెస్ట్ డ్రైవ్	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈ వారం సినిమా	మ॥ 2 - సా॥ 5
ఇ-టాప్ 20	సా॥ 5 - రా॥ 7
హాష్‌ట్యాగ్	రా॥ 7 - రా॥ 9
ఈస్టార్-మీస్టార్	రా॥ 9 - రా॥ 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 10 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 6304901226

గర్భిణికి చికిత్సపై నిర్లక్ష్యం

ఆస్పత్రి సిబ్బంది తీరుపై బంధువుల ఆగ్రహం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: సిబ్బంది నిర్లక్ష్యంతో గర్భిణికి వైద్య చికిత్స సక్రమంగా అందలేదని ఆమె బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గూడెం మండలం ఎల్.అగ్రహారం గ్రామానికి చెందిన యర్రా శకుంతల.. నెలలు నిండటంతో మూడు రోజుల కిందట తాడేపల్లిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి వచ్చారు. ప్రసవమయ్యే అవకాశం ఉందని వైద్యులు చెప్పడంతో ఆమె ఆసుపత్రిలో చేరారు. శుక్రవారం రాత్రి నొప్పులు ఎక్కువగా ఉన్నాయని విధుల్లో ఉన్న నర్సుకు చెప్పినా ఆమె పట్టించుకోలేదని బంధువులు ఆరోపించారు. శనివారం ఉదయం శిక్షణలో ఉన్న నర్సులు వచ్చి గర్భిణిని పరీక్షించగా బిడ్డ బయటికి వస్తుండటాన్ని గమనించి వైద్యులకు సమాచారం అందించారు. వారు వచ్చేలోపే మంచంపై ఆడ శిశువుకు ఆమె జన్మనిచ్చారు. వైద్యులు వెంటనే తల్లీబిడ్డలను శస్త్ర చికిత్స గదికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఇరువురు క్షేమంగా ఉన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి ఎదురైందని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఆసుపత్రి పర్యవేక్షణాధికారి పి.సూర్యనారాయణ మాట్లాడుతూ ఆమెను ప్రసూతి వార్డుకు తీసుకెళ్లేలోపే ప్రసవం జరిగిపోయింది. ఈ ఘటనపై విచారణ చేపట్టాం. నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం' అని వివరించారు.

వసతి గృహ నిర్వాహకుడిపై పోక్సో కేసు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: చేబ్రోలులోని ఓ ప్రైవేటు బాలుర వసతి గృహం నిర్వాహకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు... గ్రామానికి చెందిన మల్లపు వెంకట సుధాకర్ స్థానికంగా ఎంవీఎం బాలుర వసతిగృహం నిర్వహిస్తున్నాడు. ఇక్కడి విద్యార్థులతో వ్యక్తిగత పనులు చేయించుకోవడం, నగదు వసూలు చేయడం, రాత్రివేళ తన గదికి రప్పించుకొని అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. ఈ విషయాన్ని ఎవరికైన చెప్పితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించేవాడు. వసతి గృహంలో ఉంటూ నారాయణపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న ముగ్గురు విద్యార్థులు ఇటీవల టీసీలు తీసుకుని స్వగ్రామాలకు వెళ్లిపోయారు. విషయం బయటకు పొక్కడంతో సుధాకర్‌పై తాడేపల్లిగూడెం డీవైఈవో రవీంద్ర భారతి, చేబ్రోలు ఎస్సై సూర్యభగవాన్ శనివారం పాఠశాలలో విచారణ చేపట్టారు. వసతి గృహం విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ నాగూర్ మీరా సాహెబ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వసతి గృహం విద్యార్థులను కైకరం ఎస్సీ బాలుర వసతి గృహానికి తరలించి వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: 1శ్రీ సీమకుర్తి రాజా, తండ్రి : వీర వెంకట హనుమంతరావు, డి.నెం.1-129, దొరసానిపాడు గ్రామం, ద్వారకా తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534426. **ఆస్తి చిరునామా: శ్రీ సీమకుర్తి రాజా,** తండ్రి : వీర వెంకట హనుమంతరావు, ఎఫ్.నెం.303, ఎ-బ్లాక్, శ్రీ సన్నిధి అపార్ట్‌మెంట్స్, కుంకులమ్మ గుడి ఏరియా దగ్గర, కొమ్ముగూడెం గ్రామం, ద్వారకా తిరుమల మండలం - 534426, పశ్చిమ గోదావరి జిల్లా. **డిమాండ్ నోటీసు తేది: 09-05-2022**
బకాయి మొత్తం : తేది.09-05-2022 నాటికి **రూ.20,50,483/- + తేది.10-05-2022** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.(మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూలు ఆస్తి వివరములు:
పశ్చిమ గోదావరి జిల్లా, భీమడోలు సబ్ రిజిస్ట్రీ, ద్వారకా తిరుమల మండలం, ద్వారకా తిరుమల గ్రామ పంచాయితీ, కొమ్ముగూడెం గ్రామ ఆర్.ఎస్.నెం.118/1 లోని 17093.08 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 9560 చ॥గ॥ల విస్తీర్ణం గల ఆస్తి శ్రీ సీమకుర్తి రాజా, తండ్రి: వీర వెంకట హనుమంతరావు గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** అమ్మ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ యొక్క స్థలం, **దక్షిణం :** మొగతడకల శ్రీనివాసరావు గారి స్థలం, **పడమర :** మాటూరి రంగనాథ్ గారి స్థలం, **ఉత్తరం :** అమ్మ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ వారు దారి కోసం వదిలిన స్థలం.

రిజర్వు ధర : రూ.18,70,000/- **ధరావత్తు : రూ.1,87,000/-** **బిడ్ పెంపుదల : రూ.10,000/-**
ఇ-వేలం తేదీ : 27-11-2024 **సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:21-10-2024 నుండి 26-11-2024 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు


ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s PSB Alliance ఇ-వేలం పోర్టల్ : https://ebkray.in/eauction-psb/bidder-registration & https:// www.ebkray.in & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.ebkray@psballaince.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక -1 : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ **రూ.50,00,000/-** (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై **TDS @ 1%** వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో **1% TDS**ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ **TDS** సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 19-10-2024, ప్రదేశం: విశాఖపట్నం **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఈనాడు ప్రతిభ
pratibha.eenadu.net/eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్

■ 24/7 గంటలు పనిచేసే ధాన్యం ఏటీఎమ్‌ను దేశంలోనే తొలిసారిగా 2024, ఆగస్టు 8న ఏ రాష్ట్రంలో ప్రారంభించారు? (జాతీయ ఆహార భద్రతా కార్యక్రమం కింద ఈ ఏటీఎమ్‌ను ప్రారంభించారు.)



జ: ఒడిశా

■ 2024, ఆగస్టు 2 నుంచి 7 వరకు అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికవేత్తల సదస్సును ఏ నగరంలో నిర్వహించారు? (వ్యవసాయ ఆర్థికవేత్తల అంతర్జాతీయ సంఘం ప్రతి మూడేళ్లకోసారి ఈ సదస్సును నిర్వహి

మాదిరి ప్రశ్నలు

స్తుంది. 1958లో చివరిసారిగా ఈ సదస్సును ఈ నగరం ఆతిథ్యం ఇచ్చింది.) జ: న్యూదిల్లీ

■ ఐటీఐఎల్ భారతదేశం ఏ దేశానికి సుమారు 1400 కిలోల క్యాన్సర్ నివారణ మందులను పంపి వార్తల్లో నిలిచింది? (ఈ దేశ ప్రథమ మహిళ అన్నా అనద్ కూడా ఐక్యరాజ్యసమితి బారినపడ్డారు.) జ: సిరియా

■ శాస్త్రవేత్తలు తాజాగా ఏ గ్రహం పై నీటి రిజర్వాయర్‌ను కనుక్కున్నారు. (కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల బృందం ఈ పరిశోధనను నిర్వహించింది. 'లిక్విడ్ వాటర్ ఇన్ ద మార్షియన్ మిడ్-క్రస్ట్' పేరుతో ఈ అధ్యయన ఫలితాలను ప్రచురించారు.) జ: అంగారకుడు

■ 'వరల్డ్ వాటర్ వీక్ 2024' ను 2024, ఆగస్టు 25 నుంచి 29 వరకు ఏ థీమ్‌ తో నిర్వహించారు?

జ: 'బ్రిడ్జింగ్ బోర్డర్స్: వాటర్ ఫర్ ఏ పీస్‌ఫుల్ అండ్ సస్టైనబుల్ ఫ్యూచర్'

మరింత సమాచారం

ప్రిపరేషన్ టెక్నిక్

ప్రిపరేషన్ ఒక్కో విధంగా ఉండొచ్చు. సిలబస్‌ను, పరీక్షల ప్రశ్నల సరళిని అర్థం చేసుకొని ... గుర్తించి సొంత ప్రిపరేషన్ విధానాన్ని రూపొందించుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు.

డీఎస్సీ-2024 బయాలజీ

SENIOR INTER Zoology





Partially digested fluid form of food

2 Marks

Digestion and Absorption

1) Give the dental formula of adult human beings.

A: The dental formula of adult human being is 2123/2123. This formula explains the arrangement of teeth in each half of both jaws.

★ They are Incisors(I) = 2/2; Canines (C) = 1/1; Premolars(Pm) = 2/2 and Molars (M) = 3/3.

Q&A

2) Bile juice contains no digestive enzymes. Yet it is important for digestion. How?

A: ★ Bile juice does not contain digestive enzymes.

★ The bile salts emulsify 'fats' in to small lobules or micelles. (Emulsified fats).

★ Bile also activate the enzyme Lipase. This Lipase converts emulsified fats in to fatty acids and glycerol. Hence, Bile juice plays a vital role in the digestion of fats.

3) What would happen if HCl were not secreted in the stomach?

A: If HCl were not secreted in the stomach...

★ Pepsinogen would not be activated in to Pepsin.

★ Proteins digestion would not start in the stomach.

★ The micro organisms present in the food would not be killed by high pH 1.8.

4) What is Chyme?

A: Chyme is the acidic, Partially digested fluid form of food in the stomach.

Some More Important Questions

2 Marks

1) Name different types of papillae present on the tongue of man?

2) What is the hardest substance in the human body? What is its origin?

For answers


- K. Ravi Charan

SUBSCRIBE CHANNEL

ఆకస్మిక చలనాల పరంపరలు!

విపత్తు నిర్వహణ

అకస్మాత్తుగా సంభవించే విపత్తుల్లో ప్రధానమైంది, అత్యంత ప్రభావం చూపగలిగేది భూకంపం. భూనిర్మితిలో వచ్చే సహజ మార్పుల వల్ల పుట్టే శక్తి తరంగాలతో ఉపరితలం కంపించి బీటలు వారుతుంది. నిమిషం కంటే తక్కువ వ్యవధిలో ఏర్పడే ఆ కంపనాలే పెనువిధ్వంసాన్ని సృష్టిస్తాయి. విపత్తు నిర్వహణ పరిజ్ఞానంలో భాగంగా భూకంపాలకు దారితీసే కారణాలు, వాటిని వివరించే శాస్త్రీయ సిద్ధాంతాలను పోటీ పరీక్షార్థులు తెలుసుకోవాలి. భూకంపాల రకాలు, వాటి లక్షణాలు, భూపటల నిర్మాణ స్వభావం, భూపలకల కదలికలు, భూకంప తీవ్రతను నిర్ణయించే అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.




భూకంపాలు

భూకంపం అంటే భూమి ఉపరితలంగా పిలిచే భూపటలం/ప్రావారంలో ఆకస్మికంగా వచ్చే కదలిక లేదా ప్రకంపన చలనం. భూపటలం లేదా ప్రావారంలో మొదలై, నాభి నుంచి జనించే ప్రకంపన తరంగాల పరంపరలనే భూకంపంగా పేర్కొనవచ్చు. శిలలు అంతర్గతంగా ఒత్తిడికి లోనై ఆకస్మిక స్థానభ్రంశం చెందిన పుడు శక్తి వెలువడుతుంది. అది తరంగాల రూపంలో నలుదిశలా వ్యాపిస్తూ ప్రకంపనలు సృష్టిస్తుంది. భూకంపాల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'సిస్మోలజీ' అంటారు.

భూకంపాలకు కారణాలు:

1) ఉపరితల కారణాలు: ఇవి భూమి ఉపరితలంపై ఏర్పడతాయి. పెద్ద పెద్ద కొండ చరియలు జారడం, హిమానీనదాలు ప్రవహించే చోట హిమపాతాలు సంభవించడం, గనులున్న ప్రదేశాల్లో సొరంగాల పైకప్పు కూలడం, పర్వత ప్రాంతాల్లో భూపాతం లాంటి కారణాలతో భూకంపాలు ఏర్పడతాయి. భూ అంతర్భాగంలోని జలం ప్రవాహం వల్ల గుహల పైకప్పులు కూలిపోవడం వల్ల కూడా భూకంపాలు సంభవిస్తాయి. భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించడం, పెద్ద కృత్రిమ జలాశయాల వల్ల, భూమిలోని ఖనిజాల కోసం తవ్విన సొరంగాల పైకప్పులు కూలడం వల్ల భూకంపాలు రావచ్చు. ఈ విధంగా ఉపరితల కారణాలతో ఏర్పడేవి తీవ్రమైనవి కావు. అతి తక్కువ నష్టాన్ని కలిగిస్తాయి. ఇవి ఏర్పడటంలో మానవ ప్రమేయం ఎక్కువగా ఉంటుంది. భూపటలానికి దిగువన ఏర్పడే శక్తులు లేదా బలాలు ఈ రకమైన భూకంపాలకు కారణమవుతాయి.



2) అగ్నిపర్వత సంబంధిత కారణాలు: అగ్నిపర్వతాలు పేలడం వల్ల భూకంపాలు సంభవిస్తాయి. అగ్నిపర్వత ప్రదేశాల్లో భూ అంతర్భాగంలోని శిలాద్రవం కదలడం వల్ల అగ్నిపర్వతాల నుంచి శిలాద్రవం పైకి వచ్చినప్పుడు భూగర్భంలో శూన్య ప్రదేశాలు ఏర్పడతాయి. ఈ శూన్యప్రదేశాల మీద ఉండే శిలల బరువుకు భూమి కిందకు కుంగి భూకంపాలు వస్తాయి.

3) స్థితిస్థాపక నిరోధక సిద్ధాంతం: హెచ్.ఎఫ్.రీడ్ ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. పలకలు సాపేక్ష చలనాలు కలిగి ఉన్నప్పుడు శిలలు తట్టుకోలేనంతగా వికృతి బలం వృద్ధి చెందుతుంది. ఈ బలం శిలల ప్రతిఘటన శక్తిని మించినప్పుడు శిలలు విచ్ఛేదనం చెంది అల్ప వికృతి బలం స్థానానికి చేరుకుంటాయి. ఈ సిద్ధాంతానికి 'స్థితిస్థాపక నిరోధక సిద్ధాంతం' అని పేరు.

4) పాతాళ సంబంధమైన కారణాలు: వీటి వల్ల భూకంపాలు చాలా అరుదుగా వస్తాయి. భూ అంతర్భాగంలో కలిగే రేడియో ధార్మిక విచ్ఛిత్తి, రసాయనిక చర్యలతో జనించే మార్పులు వీటికి కారణాలు. ఇవి భూఉపరితలానికి 24 కి.మీ. నుంచి 640కి.మీ. లోతు వరకు సంభవిస్తాయి.

5) పలక విరూప కారకాల సిద్ధాంతం: ప్రపంచంలోని శక్తిమంతమైన భూకంపాలు విరూప కారక బలాల వల్లే వస్తున్నాయి. విరూప కారక బలాల్లో తన్యత, సంపీడన బలాలు భూపటలంపై పనిచేస్తాయి. భూపటలంలోని రాతిపొరల్లో చాలాకాలంగా ఉన్న బలాల వ్యత్యాసాల వల్ల కొన్ని ప్రదేశాల్లో భ్రంశాలు ఏర్పడి శిలా పొరల్లోని శక్తి వ్యత్యాసాలు సర్దుకుని ప్రతిబలం సడలి భూకంపం వస్తుంది. తర్వాత భూమి స్థిరత్వాన్ని పొందుతుంది. ఈ సిద్ధాంతం ప్రకారం పలకలు చలనంలో ఉండే భూప్రావారంపై కదులుతూ ఉష్ణసంవహన ప్రవాహాలుగా భావించే కొన్ని అనిర్ధారిత యంత్రాంగాల వల్ల ప్రభావితమవుతుంటాయి. ఈ పలకలు ఒకదానికొకటి తాకినప్పుడు భూపటంలో ఒత్తిడి కలుగుతుంది. ఈ ఒత్తిళ్లను పలకల హద్దుల వెంట జరిగే చలనాల ఆధారంగా వర్గీకరించవచ్చు.

ఎ) ఒకదానికొకటి దూరంగా జరగడం బి) ఒకదానికొకటి ఎదురెదురుగా నెట్టుకోవడం సి) ఒకదాని అంచుపై మరొక దాని అంచు జారడం.

పలకల హద్దుల వద్ద జారడం లేదా పగుళ్ల ద్వారా సంచితశక్తిని విడుదల చేసే ప్రతిబల ప్రాంతాలను 'భ్రంశాలు' అంటారు.

6) స్థితిస్థాపకత సిద్ధాంతం: దీని ప్రకారం విరూప కారక పలకల చలనం నిరంతరం భూపటలంపై ప్రతిబలం లేదా ఒత్తిడి కలగజేస్తూనే ఉంటుంది. అది యాదృచ్ఛికంగా గరిష్ఠ అవలంబన వికృత బిందువుకు చేరుతుంది. అప్పుడు భ్రంశం వెంట పగులు ఏర్పడి, వికృత బలం నుంచి విడుదలయ్యే వరకు శిల తన సొంత స్థితిస్థాపక బలాల కింద ఎగసిపడుతుంది. భ్రంశ పగుళ్ల ఉత్పత్తి చేసే కంపనాలను భూకంప తరంగాలు అంటారు. ఇవి భూకంప నాభి నుంచి అన్ని దిశలకు ప్రసరిస్తాయి.

భూ చలనాలు: భూకంపాల వల్ల వచ్చే భూచలనాలు పలురకాల విధ్వంసక ప్రభావాలను కలిగి ఉంటాయి. అందులో కొన్ని-

1) భూ కదలిక: నేల ద్వారా ప్రకంపన తరంగాలు ప్రయాణించడం వల్ల నేల ముందుకు, వెనుకకు చలిస్తుంది. **2) మృత్తికా భంగాలు:** భూకదలిక వల్ల నేల ద్రవీకరించడంతో భూపాతాల్లాంటివి ఏర్పడతాయి. **3) ఉపరితల భ్రంశ పగుళ్లు:** పగుళ్లు, నిలువు చీలికలు మొదలైనవి. **4) వేలా తరంగాలు:** జలాశయ ఉపరితలంపై వచ్చే అతిపెద్ద తరంగాలు. ఇవి తీర ప్రాంతాల్లో భారీ నష్టం కలిగిస్తాయి.

భూకంప లక్షణాలు: భూకంపాలు సహజంగా సంభవిస్తాయి. ఎలాంటి హెచ్చరికలు లేకుండా ఆకస్మికంగా ఎప్పుడైనా వస్తాయి. ★ వరదలు, చక్రవాతాలు, ఇతర ప్రధాన ఆకస్మిక విపత్తులకు దారితీసే వైపరీత్యాలకు హెచ్చరిక వ్యవధి ఉంటుంది. అందువల్ల వాటిని ఎదుర్కోవడానికి, ముందస్తు చర్యలు తీసుకోవడానికి, వాటి బారి నుంచి ప్రజలను రక్షించడానికి కొంతమేరకు అవకాశం ఉంటుంది. భూకంపాలు ముందుగా ఊహించడానికి లేదా నివారించడానికి అవకాశం లేదు. అయినప్పటికీ భూకంప విధ్వంసాన్ని తగ్గించవచ్చు. అత్యధిక శాతం విధ్వంసం భూకంపాల వల్ల కాకుండా కాంక్రీటు నిర్మాణాలు కూలడం వల్ల జరుగుతుంది. భూకంపాల వల్ల సంభవించే మరణాల్లో 95% భవనాలు కూలిపోవడం వల్లే జరుగుతున్నాయి. ★ భూకంప ప్రకంపనలు విభిన్న పౌనఃపున్యాలు, వేగాల్లో సంభవిస్తాయి. భూకంపం వాస్తవ పగుళ్ల ప్రక్రియ కొద్ది సెకన్లపాటే ఉంటుంది. భారీ భూకంపానికి అయితే ఒక నిమిషంపాటు ఉంటుంది. ★ అత్యధిక శాతం భూకంపాలు స్వల్ప కంపనాలే. అయితే భారీ భూకంపాలు స్వల్ప కంపనలతో మొదలై వేగంగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విధ్వంసకర అఘాతాల రూపం దాల్చి, క్రమంగా తగ్గిపోయే ప్రకంపనలుగా ముగుస్తాయి. ★ వరదల్లాంటి కొన్ని సహజవైపరీత్యాలు భూగోళం మొత్తం విస్తరించి ఉన్నప్పటికీ, కొన్ని వైపరీత్యాలు నిర్దిష్ట భౌగోళిక ప్రాంతాలకు మాత్రమే పరిమితమవుతాయి. అలాంటి వాటికి భూకంపాలు ఉదాహరణగా చెప్పవచ్చు. భూకంపాలు సాధారణంగా భూపటలంలోని రెండు విభాగాలు కలిసే భౌగోళిక భ్రంశం వెంట సంభవిస్తాయి.

భూకంపాలు రకాలు:

నాభి లోతు ఆధారంగా భూకంపాలను మూడు రకాలుగా విభజించవచ్చు.

ఎ) గాఢ భూకంపాలు: ఇవి ఉపరితలం నుంచి 0-60 కి.మీ. వరకు వ్యాపించి ఉంటాయి. ఈ తరహా భూకంపాలు తరచూ సంభవిస్తాయి. భూకంపనాభి భూఉపరితలానికి సమీపంలో ఉండటంతో తీవ్ర విధ్వంసం సృష్టిస్తాయి.

బి) మాధ్యమిక భూకంపాలు: ఇవి 60 కి.మీ. నుంచి 300 కి.మీ లోతు వరకు వ్యాపించి ఉంటాయి.

సి) అగాధ భూకంపాలు: ఇవి 300 కి.మీ. నుంచి 700 కి.మీ. లోతు వరకు వ్యాపించి ఉంటాయి.

ఉదాహరణకు సబ్‌డక్షన్ మండలాలు. 1933-34, 1943ల్లో ఇండొనేసియాలో అగాధ భూకంపాలు నమోదయ్యాయి. అగాధ నాభి భూకంప తరంగాలు భూఉపరితలానికి చేరేసరికి వాటి ప్రభావం తగ్గిపోతుంది. ఇవి చాలా అరుదుగా మాత్రమే విధ్వంసకరంగా మారతాయి.



రచయిత: ఇ. వేణుగోపాల్

ఏఐపై ట్రిపుల్ ఐటీ విద్యార్థుల గురి

నూజివీడు ప్రాంగణంలో ప్రత్యేక అవగాహన తరగతులు

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే: నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో పీయూసీ-1 విద్యార్థులకు శనివారం 'డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)'పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో ఏఐను ఉపయోగించి భవిష్యత్తులో అనేక ఉద్యోగ అవకాశాలను సృష్టించే లక్ష్యంతో ఉంది. దీంట్లో భాగంగా ఆర్జీయూకేటీ, ఐఐటీ మద్రాస్ సహకారంతో ఆర్జీయూకేటీ పరిధిలోని నాలుగు క్యాంపస్‌లలోని సుమారు 235 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఏఐపై అవగాహన కల్పిస్తున్నారు. ఎనిమిది వారాల కార్యశాలను నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ట్రైనింగ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ప్లేస్‌మెంట్స్, ఇంటర్న్‌షిప్‌లు, ఇంక్యుబేషన్ డీన్ పి.శ్యామ్ తెలిపారు. విజయవంతంగా కార్యశాల పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

లంచం అడిగితే ఫోన్ చేయండి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉద్యోగోన్నతులకు సంబంధించి ఎవరైనా లంచం అడిగితే 08632347203 నంబరుకు ఫోన్ చేయాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ డాక్టర్ ఎ.సిరి సూచించారు. 'కాసులిస్తే.. పదోన్నతి' శీర్షికన ఈ నెల 18న 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు ఆమె స్పందించారు. ఈ ఆరోపణలపై జిల్లా స్థాయిలో ప్రాథమిక విచారణ చేయించినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై లోతుగా దర్యాప్తు చేయాలని ఏలూరు ఎస్పీని కోరామన్నారు. సీనియార్టీ జాబితా తయారీ, ఉద్యోగోన్నతుల ప్రక్రియ తదితరాలను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా చేపడుతున్నామని ఆమె స్పష్టం చేశారు.

ఎంటీఎస్ ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణకు వినతి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: డీఎస్సీ-98 ద్వారా నియమితులైన ఎంటీఎస్ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని ఆ ఉపాధ్యాయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారాయుడు కోరారు. సుమారు 25 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. కొందరిని దూర ప్రాంతాలకు బదిలీ చేయడంతో ఆయా పాఠశాలలకు రాకపోకలు సాగించేందుకు పడుతున్నారని శనివారం ఒక ప్రకటనలో ఆవేదన చెందారు.

జీవో 117 రద్దుపై హర్షం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: పాఠశాల విద్యా రంగాన్ని దెబ్బతీస్తున్న జీవో నంబరు 117ను రద్దు చేయడం హర్షణీయమని ఏపీ ఎన్జీవో సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ శ్రీనివాస్, ఎన్‌వీ రామారావు అన్నారు. 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేస్తూ గత వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 117తో విద్యా రంగం నిర్వీర్యమైందన్నారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం జీవోను రద్దు చేయడం విద్యా రంగానికి శుభపరిణామమని వారు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

22న ఉద్యోగ మేళా

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక డీఎల్‌టీసీలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు సహాయ సంచాలకుడు ఉగాది రవి తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, పీజీ తదితర కోర్సులు పూర్తిచేసి, 18 నుంచి 30 ఏళ్లలోపు వయసున్న వారు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు టోల్‌ఫ్రీ నంబరు 99888 53335ను సంప్రదించాలని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

21న భీమవరంలో చదరంగం పోటీలు

ఏలూరు తూర్పువీధి, న్యూస్‌టుడే: భీమవరం భారతీయ విద్యాభవన్‌లో ఈ నెల 21న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యాన చదరంగంలో అండర్-14, 17 బాలబాలికల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యనిర్వహణాధికారిణి కె.అలివేలు మంగ తెలిపారు. 22న ఏలూరు అల్లూరి సీతారామరాజు మైదానంలో అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేరుగా విత్తే పద్ధతిపై అవగాహన అవసరం

మార్టేరు, న్యూస్‌టుడే: దాళ్వాలో రైతులు నేరుగా విత్తే పద్ధతి అవలంబించే విధంగా వారికి అవగాహన కల్పించాలని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ టి.శ్రీనివాస్ కోరారు. స్థానిక పరిశోధన స్థానంలో నెలవారీగా జరిగే శిక్షణ, సందర్శన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరుగా విత్తే పద్ధతిలో సాగు చేయడం ద్వారా ఖర్చులు తగ్గుతాయని చెప్పారు. ప్రధానంగా కూలీల కొరతను అధిగమించవచ్చని తెలిపారు. అధిక దిగుబడినిచ్చే రకాలను ఎంపిక చేసుకుని సాగు చేయాలని సూచించారు. పంట పూత దశ నుంచి గింజ గట్టిపడే దశలో ఉందని ఈ సమయంలో మంచు, వర్షం ప్రభావం ఎక్కువగా ఉంటే మానుకాయ తెగులు ఆశించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కాండం కుళ్లు తెగులు సమస్య సైతం వస్తుందని రైతులు అప్రమత్తంగా ఉండి తెగులు గుర్తిస్తే తగిన సస్య రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం డివిజన్‌లో సుమారు నాలుగు వేల ఎకరాల్లో కోతలు పూర్తయినట్లు చెప్పారు. భీమవరం, నరసాపురం డివిజన్లలో 50 శాతం విస్తీర్ణంలో పంట సాగు చేయలేదన్నారు. విస్తరణ విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎంవీ కృష్ణాజీ సమన్వయకర్తగా వ్యవహరించగా శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీఆర్ డాక్టర్ శ్రీనివాస్

దూరవిద్య కోర్సుల్లో ప్రవేశ గడువు పెంపు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం(ఏపీవోఎస్‌ఎస్) దూరవిద్య పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశ గడువును ఈ నెల 25 వరకు పొడిగించినట్లు డీఈవో ఎస్.అబ్రహం తెలిపారు. 29 వరకు రూ.200, 31వ తేదీ వరకు రూ.500 అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులు నిర్ణీత గడువులోపు www.apopen-school.ap.gov.in వెబ్‌సైట్‌లో లేదా ఏపీ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మండవల్లిలో 48.2 మి.మీ. వర్షం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో శుక్రవారం ఉదయం 8.30 నుంచి శనివారం ఉదయం 8.30 గంటల మధ్య 5.1 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. మండవల్లిలో అత్యధికంగా 48.2, లింగపాలెంలో అత్యల్పంగా 0.4 మి.మీ. వర్షం కురిసింది. కలిదిండి 45.6, కైకలూరు 18.4, చింతలపూడి 11.2, ముదినేపల్లి 10.8, చొప్పున వర్షపాతం నమోదైందని ఇన్‌ఛార్జి సీపీవో బి.శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

శాస్త్రవేత్తల సలహాలతో అధిక దిగుబడులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రైతులు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని విజయరాయిలోని వ్యవసాయ పరిశోధన సంస్థ అధిపతి డాక్టర్ కె.రామమోహనరావు అన్నారు. స్థానిక జిల్లా వనరుల కేంద్రంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యాన శనివారం శిక్షణ, సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఫణికుమార్ తెగుళ్ల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ పరిశోధన సంస్థ డాక్టర్ పి.వి.రమణరావు, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎన్.నాగేంద్రబాబు, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకురాలు శైలజ, లలిత, సుధ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ప్రతినిధులకు 21 నుంచి శిక్షణ

ఉండి, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ప్రతినిధులకు సమగ్ర పోషక యాజమాన్యంపై 15 రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులు ఈ నెల 21న ప్రారంభమవుతాయని ఉండిలోని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జునరావు శనివారం తెలిపారు. నేల పోషక యాజమాన్యం, రసాయన, సేంద్రియ ఎరువుల వినియోగం, సమస్యాత్మక నేలల యాజమాన్యం, ఎరువుల కల్తీని గుర్తించడం తదితర అంశాలపై నిపుణులతో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని వివరించారు. శిక్షణ అనంతరం పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి జాతీయ వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ, వ్యవసాయ నిర్వహణ, విస్తరణ సంస్థ ద్వారా ధ్రువపత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు.

అలరించిన ఆటపాటలు

ముగిసిన టెక్రియా 2కే24

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం ఏపీ నిట్ ప్రాంగణంలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న టెక్రియా 2కే24 కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. పలువురు గీతాలాపనతో మైమరపించారు. వీటిని తిలకిస్తున్న తోటి విద్యార్థుల ఆనందానికి అవధుల్లేవు. కేరింతలతో హోరెత్తించారు. ముగింపు కార్యక్రమంలో రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆటలైనా, పాటలైనా, పాఠాలైనా మనస్సు పెట్టి సాధన చేస్తే విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు. అవకాశాలను విడిచిపెట్టకుండా ఒడిసిపట్టుకోవాలని తెలిపారు. జీవితంలో ఎదురైన సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.



విద్యార్థిని నృత్యం



పాటలు పాడుతూ..

రెసిడెన్షియల్ శిక్షణ తరగతులొద్దు: ఏపీటీఎఫ్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో 1, 2 తరగతులు బోధించే ఉపాధ్యాయులకు రెసిడెన్షియల్ శిక్షణ తరగతులు నిర్వహించవద్దని ఏపీటీఎఫ్-1938 జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రత్నబాబు, జి.మోహన్ కోరారు. స్థానిక జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో ఎస్.అబ్రహంను శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. విజయవాడలో ఎఫ్ఎల్ఎన్ శిక్షణ తరగతులు రద్దు చేసి ఆయా మండలాల్లోనే నిర్వహించేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.

నేడు ఏలూరుకు హైకోర్టు జడ్జి రాక

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ సురేశ్‌రెడ్డి ఆదివారం ఏలూరు రానున్నారు. గుంటూరు జిల్లా కాజా నుంచి ఉదయం 7 గంటలకు రోడ్డు మార్గంలో బయల్దేరి 8.30 గంటలకు నగరానికి చేరుకుంటారు. న్యాయస్థానం ప్రాంగణంలో జ్యుడీషియల్ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

రేపట్నుంచి మంత్రి నాదెండ్ల పర్యటన

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ సోమ, మంగళవారాల్లో పర్యటించనున్నారు. 21న మధ్యాహ్నం 3 గంటలకు ద్వారకాతిరుమల చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. అక్కడే రాత్రి బస చేసి.. 22న ఉదయం 10 గంటలకు బయల్దేరి ఏలూరు చేరుకుంటారు. కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశమవుతారు. 11 నుంచి 12 గంటల మధ్య ఉంగుటూరులో ధాన్యం కొనుగోలు కార్యక్రమంలో పాల్గొననున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు విజయవాడ బయల్దేరి వెళ్తారు.

చేపల మేత వేస్తూ చెరువులో పడి యువకుడి మృతి

కలిదిండి, న్యూస్‌టుడే: చేపలకు మేత వేస్తూ చెరువులో పడి యువకుడు మృతి చెందిన ఘటన కలిదిండిలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కోటకలిదిండికి చెందిన చిట్టూరి రాంబాబు పంచాయతీకి చెందిన చెరువును చేపల పెంపకం నిమిత్తం లీజుకు తీసుకుని సాగు చేసుకుంటున్నారు. శనివారం రాంబాబు పని మీద బయటకు వెళ్లడంతో ఆయన కుమారుడు సుబ్రహ్మణ్యం(23) మేత వేయడానికి చెరువు వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తూ పడవ తిరగబడి చెరువులో పడిపోయారు. స్థానికులు చెరువులో దిగి గాలించగా.. అప్పటికే మృతి చెందాడు. సుబ్రహ్మణ్యం ఇంజినీరింగ్ చదువుతున్నారు. ఈ ఘటనతో రాంబాబు కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. దీనిపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై వెంకటేశ్ తెలిపారు.



సుబ్రహ్మణ్యం (పాత చిత్రం)

పిడుగుపాటుకు రైతు..

నల్లమాడు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: పిడుగుపాటుకు గురై రైతు మృతి చెందిన ఘటన నల్లమాడు శివారు పందిరెడ్డిగూడెంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన కైల ఏడుకొండలు(53) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. రోజువారీగా మేత నిమిత్తం గేదెలను హౌసింగ్ లేఅవుట్ సమీప పొలాల్లోకి తోలుకెళ్లారు. మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం మారిపోయి ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఈ క్రమంలో ఏడుకొండలు పక్కనే పిడుగు పడటంతో.. ఆ ధాటికి అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందారు. మృతునికి భార్య సుబ్బలక్ష్మి, కుమారుడు, కుమార్తె ఉన్నారు.



ఏడుకొండలు(పాత చిత్రం)

రైల్వే ప్లాట్‌ఫాంపై జారిపడి వృద్ధుడు..

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రైల్వే ప్లాట్‌ఫారంపై జారి పడి ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం నగరంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు.. స్థానిక దక్షిణపువీధికి చెందిన రాజనాల రాము(73) విజయవాడ వెళ్లేందుకు పవరుపేట రైల్వేస్టేషన్‌కొచ్చారు. రెండో ప్లాట్‌ఫాంపై ప్రమాదవశాత్తూ జారి పడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని రైల్వే పోలీసులు సర్వజన ఆసుపత్రి మార్చురీకి తరలించారు. రైల్వే ఎస్సై సైమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

11 మంది జూదరుల అరెస్టు

నిందితుల్లో ముగ్గురు పోలీసులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: స్థానిక శనివారపుపేట వైజంక్షన్‌లోని ఓ అపార్టుమెంట్‌లో జూదమాడుతున్న వారిపై మూడో పట్టణ సీఐ కోటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి శనివారం దాడి చేశారు. 11 మంది జూదరులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.2,37,500 స్వాధీనం చేసుకున్నారు. జూదరుల్లో ముగ్గురు పోలీసులున్నట్లు గుర్తించారు. వారిని ఏలూరు ట్రాఫిక్ కానిస్టేబుల్ రవికుమార్, భీమవరం ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, భీమడోలు కానిస్టేబుల్ ప్రకాశ్‌గా తేల్చారు. ఏఆర్ కానిస్టేబుల్ భీమవరం సమీప ఓ నియోజకవర్గ ప్రజాప్రతినిధి గన్‌మెన్‌గా పని చేస్తున్నారు.

ఏలూరు

• ఏలూరు • దెందులూరు • ఉంగుటూరు

'పది' విద్యార్థులకు ప్రత్యేక తరగతులు


విద్యార్థి సామర్థ్యాన్ని తెలుసుకుంటున్న డీఈవో

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని డీఈవో ఎస్.అబ్రహం సూచించారు. ప్రత్తికోళ్లలంక, గుడివాకలంక జడ్పీ ఉన్నత పాఠశాలలను శనివారం ఆయన సందర్శించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు తెలుసుకున్నారు. వచ్చే ఏడాది జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలన్న అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మహిళా పోలీసుస్టేషన్ సీఐ సుబ్బారావు అన్నారు. స్థానిక సెయింట్ థెరిసా మహిళా కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యాన సైబర్ నేరాలపై శనివారం విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. యువత సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు. అపరిచితులు పంపే లింక్‌లు తెరవద్దని కోరారు. సైబర్ నేరాల బారిన పడితే 1930కు వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు. ఎస్సైలు మధువెంకటరాజు, క్రాంతిప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణాలకు ప్రాధాన్యం

ని.దమర్రు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో సిమెంటు రహదారుల నిర్మాణాలకు ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పల్లె పండగ వారోత్సవాలు నిర్వహించారు. రూ.162.5 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎంపీడీవో విజయకుమారి, సర్పంచులు కృష్ణకుమారి, సత్యనారాయణ, ప్రభాకరరావు, వెంకట నారాయణమ్మ, నాయకులు పాల్గొన్నారు.

దూరవిద్య కేంద్రం రద్దుకు వినతి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక ఎస్‌వీఆర్‌కే డిగ్రీ కళాశాలకు కేటాయించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రాన్ని రద్దు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్, జిల్లా అధ్యక్షుడు నాని కోరారు. ఏఎన్‌యూ దూరవిద్య పరీక్షల సమన్వయకర్త రామచంద్రన్‌ను శనివారం కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఒకే భవనంలో రెండు కళాశాలలు నిర్వహించడంతో పాటు దూరవిద్య పరీక్షల్లో పెద్దఎత్తున చూచిరాతకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు.

బాలికలు.. క్రీడా దీపికలు

హాకీలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నారాయణపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే

వారంతా పల్లెటూరి పిల్లలు. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో జన్మించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ ముందుకు సాగుతున్నారు. నారాయణపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న వారు... ప్రధానోపాధ్యాయుడు షేక్ నాగూర్ మీరా సాహెబ్ పర్యవేక్షణలో.. వ్యాయామోపాధ్యాయిని రాణి శిక్షణలో మరింత రాటుదేలుతున్నారు. ఇటీవల ఏలూరులో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యాన నిర్వహించిన జిల్లా స్థాయి హాకీ పోటీల్లో సత్తా చాటారు. అండర్-14, 17 విభాగాల్లో మొత్తం 12 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాగా, వారిలో ఎనిమిది మంది బాలికలుండటం విశేషం. రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబరుస్తామంటున్న విద్యార్థినులపై కథనం.

ప్రభుత్వ కొలువే లక్ష్యం



నా పేరు మోతుకూరి శ్రీవల్లి. పదో తరగతి అభ్యసిస్తున్నా. నాన్న వంట పని చేస్తూ చదివిస్తున్నారు. నాకు బాల్యం నుంచే చదువుతో పాటు క్రీడలంటే ఇష్టం. హాకీతో పాటు లాంగ్‌జంప్, షాట్‌పుట్‌లో ప్రావీణ్యముంది. ముఖ్యంగా జాతీయ క్రీడ హాకీలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉంది. అక్కడా రాణించి పతకం గెలుస్తానన్న నమ్మకం ఉంది. క్రీడా కోటలో ప్రభుత్వ కొలువు సాధించాలన్నదే నా లక్ష్యం.

సత్తా చాటుతా..



నా పేరు గిడుతూరి కుసుమ. ఎనిమిదో తరగతి చదువుతున్నా. నాకు చిన్నప్పటి నుంచి క్రీడలంటే అమితాసక్తి. మా ఉపాధ్యాయులు నాలోని ప్రతిభ గుర్తించి మరింత ప్రోత్సహిస్తున్నారు. హాకీలో జాతీయ జట్టుకు ఆడాలన్న నా కల. తదనుగుణంగా రోజూ సాధన చేస్తున్నా. ప్రస్తుతం జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం ఆనందంగా ఉంది. అక్కడా సత్తా చాటి పతకాలు కైవసం చేసుకుంటానన్న నమ్మకం ఉంది.

కలెక్టర్ అవుతా..



నా పేరు గంధారపు శాంత కుమారి. ఏడో తరగతి చదువుతున్నా. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అమ్మానాన్న, ఉపాధ్యాయులు తరచూ చెబుతుంటారు. మా అన్నయ్య ప్రకాశ్ స్ఫూర్తితో హాకీలో రాణిస్తున్నా. పీడీ రాణి ప్రోత్సాహంతో రోజూ సాధన చేస్తున్నా. తొలి ప్రయత్నంలోనే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వంగా ఉంది. బాగా చదువుకొని కలెక్టర్ అయి ప్రజలకు సేవ చేయాలన్నది నా సంకల్పం.

బాలురతో సమానంగా..



నా పేరు రొంగల అంజలి దేవి. పదో తరగతి చదువుతున్నా. మా నాన్న శ్రీనివాస్. లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించి వీలైనంత త్వరగా స్థిరపడాలన్నది నా లక్ష్యం. తదనుగుణంగా హాకీతో పాటు లాంగ్‌జంప్, షాట్‌పుట్, కబడ్డీలోనూ రాణిస్తున్నా. మా పాఠశాలలో బాలురతో సమానంగా బాలికలు చదువు, క్రీడల్లో రాణిస్తున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకొస్తా.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు తూర్పువీధి: 80081 23847	ఏలూరు గ్రామీణ: 80085 74535
పెదపాడు, పెదవేగి: 80085 74483	ఉంగుటూరు: 79933 00492

ఏలూరు తూర్పువీధి, న్యూస్‌టుడే

సమస్య: ఒకటో పట్టణ విన్సర్స్‌పేట చేపల మార్కెట్ రోడ్డులో చెత్తాచెదారాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే పాదచారులు, వాహన చోదకులు ముక్కులు మూసుకోవాల్సి వస్తోంది. **- రంగారావు, తూర్పువీధి**

సమాధానం: సిబ్బందిని పంపి చెత్తాచెదారాలు తొలగిస్తాం. **- శివారెడ్డి, నగరపాలక అదనపు అధికారి**

ఉంగుటూరు, న్యూస్‌టుడే

సమస్య: నారాయణపురం శివాలయం వద్దనున్న వీధి దీపం నెల రోజులుగా వెలగడం లేదు. రాత్రివేళ జాతీయ రహదారి నుంచి వచ్చేవారు చీకట్లో వెళ్లేందుకు ఇబ్బంది ఉంటోంది. **- సురేశ్, స్థానికుడు**

పరిష్కారం: ఒకటిరెండు రోజుల్లో మరమ్మతు చేయించి వీధి దీపం వెలిగేలా చూస్తా. **- విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: చేబ్రోలు రైల్వే గేటుకు ఇరువైపులా భారీ గోతులు ప్రమాదకరంగా మారాయి. రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు గోతులు గుర్తించక ప్రమాదాల బారిన పడుతున్నారు. **- సత్యనారాయణ, స్థానికుడు**

పరిష్కారం: గోతులు పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. **- రవి కిశోర్, రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్, తాడేపల్లిగూడెం**

పెదవేగి, న్యూస్‌టుడే

సమస్య: లక్ష్మీపురం పంచాయతీ దిబ్బగూడెం వద్ద పోలవరం కుడి కాలువ గట్టుపై చెత్తాచెదారాలు పడేస్తున్నారు. చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన రావడంతో పాటు దోమల బెడద అధికంగా ఉంది. **- వాహనదారులు**

సమాధానం: కాలువ గట్టును పరిశీలించి చెత్త తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. **- షరీఫ్, ఈవోపీఆర్డీ**

స్పందనకు వందనం

పూడిక తొలగింపు.. **ఏలూరు తూర్పువీధి, న్యూస్‌టుడే:** ఫిల్‌హౌస్‌పేట ఏడు కాలువల కూడలిలో మురుగు కాలువలను పారిశుద్ధ్య సిబ్బంది శుభ్రం చేశారు. కాలువల్లో మురుగు పేరుకుపోవడంపై 'మేమున్నాం.. మీకు తోడుగా'లో ఈ నెల 14న వార్త ప్రచురితమైంది. నగరపాలక ఉప అధికారి శివారెడ్డి స్పందించి, సిబ్బందితో కాలువల్లో పూడిక తొలగించారు.

దోమల మందు పిచికారీ.. శాంతినగర్ రెండో రోడ్డులోని కాలువల్లో పూడిక తీయించి, దోమల మందు పిచికారీ చేయించారు. కాలువల్లో మురుగు నిలిచిపోవడంపై ఈ నెల 12న ప్రచురితమైన సమస్యకు నగరపాలక సహాయాధికారి జి.చంద్రయ్య స్పందించారు. సిబ్బందిని పంపి పారిశుద్ధ్య పనులు చేయించారు.

కాలువలు పరిశుభ్రం.. కొత్తూరు రాజీవ్ గృహకల్ప కాలనీ ఆరో రోడ్డులోని కాలువల్లో పూడిక తొలగించింది. కాలువల్లో మురుగు ముందుకెళ్లడంపై ఈ నెల 14న ప్రచురితమైన వార్తకు నగరపాలక అధికారి భానుప్రతాప్ స్పందించి, సమస్యను పరిష్కరించారు.

వెలిగిన వీధి దీపం.. కొత్తపేట నూకాలమ్మగుడి రోడ్డులోని వీధి దీపం ఎట్టకేలకు వెలిగింది. వారం రోజులుగా దీపం వెలగకపోవడంపై ఈ నెల 12న ప్రచురితమైన వార్తకు విద్యుత్తు ఏఈ కె.శేషగిరి స్పందించి, దీపానికి మరమ్మతు చేయించారు.

శ్మశానవాటికలో సౌకర్యాలు కల్పిస్తాం


అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: వెంకన్న చెరువు సమీప శ్మశానవాటికలో సౌకర్యాలు కల్పిస్తానని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక శ్మశానాన్ని తెదేపా నాయకులు, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి శనివారం సందర్శించారు. ఇక్కడి మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. రుద్రభూమి అభివృద్ధికి రూ.కోటి విరాళం ప్రకటించిన వ్యాపారవేత్త మోహనగుప్తాను ఎమ్మెల్యే అభినందించారు. ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే అశోక్‌నగర్‌లోని శ్మశానవాటిక ప్రగతికి ఫ్లాష్ స్వచ్ఛంద సంస్థ ముందుకొచ్చిందన్నారు. సత్రంపాడులోని శ్మశానం అభివృద్ధిని మానవత స్వచ్ఛంద సంస్థకు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట నగర కమిషనర్ భానుప్రతాప్, కో-ఆప్షన్ సభ్యుడు వెంకటరత్నం తదితరులున్నారు.

ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని వైద్యాధికారిణి కస్తూరి శిరీష కోరారు. స్థానిక ఆసుపత్రిలో జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. సర్పంచి బండారు సింధు అధ్యక్షత వహించారు. శిరీష మాట్లాడుతూ... ఆసుపత్రిలో పంచకర్మ వైద్యం అందుబాటులో ఉందన్నారు. దాతలు తోడ్పాటునిస్తే వీలైనంత ఎక్కువ మందికి వైద్యం అందించవచ్చన్నారు. ఉప సర్పంచి జగదీశ్, భీమేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే తప్పులు సరిదిద్దుకోండి


నిడమర్రు: గ్రామసభలో మాట్లాడుతున్న ధర్మరాజు

నిడమర్రు, న్యూస్‌టుడే: భూముల రీ సర్వేలో ఏవైనా తప్పులుంటే, గ్రామసభల్లో సరిదిద్దుకోవాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. పెదనింద్రకొలనులో రీ సర్వేపై శనివారం గ్రామసభ నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నరసింహపురం, ఆముదాలపల్లిలో రీ సర్వే పూర్తయిందని, ఆయా పల్లెల్లోని రైతులు తప్పొప్పులు సరిదిద్దుకునేందుకు గ్రామ సభలు చక్కటి వేదిక అని తెలిపారు. జడ్పీటీసీ సభ్యుడు కోడే కాశీ, సర్పంచి యాకోబు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విజయకుమారి, జనసేన నాయకులు రఘు, బాచిరాజు, దొరబాబు, వాసు పాల్గొన్నారు.

బొమ్మిడి(ఉంగుటూరు): బొమ్మిడిలో సర్పంచి మద్దాల పెద్దింట్లు అధ్యక్షతన శనివారం భూముల రీ సర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో రైతుల నుంచి మొత్తం 74 ఫిర్యాదులు అందినట్లు ఇన్‌ఛార్జి తహసీల్దారు వై.పూర్ణచంద్రప్రసాద్ తెలిపారు.

భీమడోలు: రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో నిర్వహిస్తున్న సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు బి.రమాదేవి సూచించారు. దుద్దేపూడిలో సర్పంచి నీలం శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం గ్రామసభ నిర్వహించారు.

దెందులూరు: తిమ్మన్నగూడెంలో శనివారం రీ సర్వే గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ సుమతి, రెవెన్యూ అధికారులు పాల్గొని, రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.

బాధ్యతాయుతంగా భాజపా సభ్యత్వ నమోదు


సమావేశంలో మాట్లాడుతున్న సిద్ధార్థనాథ్ సింగ్

ఏలూరు తూర్పువీధి, న్యూస్‌టుడే: భాజపా సభ్యత్వ నమోదును నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా తీసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర బాధ్యుడు సిద్ధార్థనాథ్ సింగ్ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్ఆర్ పేటలోని కొత్త బస్టాండ్ సమీప ఓ మండపంలో శనివారం పార్టీ జిల్లా క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యశాల నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్ అధ్యక్షత వహించారు. సిద్ధార్థనాథ్ సింగ్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటి వరకు 82 వేల సభ్యత్వాలు పూర్తయినట్లు చెప్పారు. నెలాఖరులోపు లక్ష సభ్యత్వాలు పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, జిల్లా ఇన్‌ఛార్జి నరేంద్ర ప్రకాశ్, నాయకులు మట్టా ప్రసాద్, శరణాల మాలతీరాణి, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన దెందులూరు మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. రామారావుగూడెంలోని ఓ రైస్ మిల్లులో ఉంద్రాజవరానికి చెందిన పువ్వు రాంబాబు(50) పని చేస్తున్నారు. మిల్లు మరుగుదొడ్డిలో శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఏలూరు సర్వజన ఆసుపత్రి మార్చురీకి తరలించారు. దెందులూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రెండు లారీలు స్వాధీనం.. **పెదపాడు, న్యూస్‌టుడే:** విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి సేకరించిన కోళ్ల వ్యర్థాలను రెండు లారీల్లో తరలిస్తుండగా- మార్గం మధ్యలోని గుడిపాడు వద్ద పోలీసులు పట్టుకున్నారు. లారీలను స్వాధీనం చేసుకొని... యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లపై కేసులు నమోదు చేసినట్లు ఇన్‌ఛార్జి ఎస్సై కె.ఎస్.సతీశ్ తెలిపారు.

ఏలూరులో మూడు వ్యాన్‌లు.. **ఏలూరు నేరవార్తలు:** జంగారెడ్డిగూడెం నుంచి ఏలూరు వైపు మూడు వ్యాన్లలో శనివారం రాత్రి కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్నారు. మార్గం మధ్యలోని గంగన్నగూడెం వద్ద పోలీసులు వ్యాన్లను స్వాధీనం చేసుకొని.. అయిదుగురిని అరెస్టు చేశారు.

దాడిపై కేసు నమోదు.. **పెదవేగి, న్యూస్‌టుడే:** వాలీబాల్ స్కోర్ అడిగిన వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు. ఆయన కథనం మేరకు... నడిపల్లిలోని ఓ చర్చి సమీప ఖాళీ స్థలంలో ఈ నెల 18న కొందరు యువకులు వాలీబాల్ ఆడుతున్నారు. గ్రామానికి చెందిన గొల్లపల్లి ప్రసాద్ అక్కడికెళ్లి స్కోరెంత అని పింగళి రవిని అడిగాడు. అతడు ప్రసాద్‌పై దాడి చేసి గాయపరిచాడు. బాధితుడు ఏలూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా... అక్కడి వర్గాలిచ్చిన సమాచారంతో శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఖాళీ స్థలాలు.. దోమల ఉత్పత్తి కేంద్రాలు

సమస్యలతో సహజీవనం చేస్తున్న ప్రజలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే

ఏలూరు నగరంలోని విలీన గ్రామాల ప్రజలు సమస్యలతో సహజీవనం చేస్తున్నారు. చిన్నాచితక సమస్యలు పరిష్కరించడంలో నగరపాలక సంస్థ అధికారులు చేతులెత్తేస్తున్నారు. ప్రధానంగా ఖాళీ స్థలాలు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. వాటిల్లో పొదలు, ముళ్లచెట్లు పెరిగిపోయి చిట్టడవులను తలపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు మురుగునీరు నిలిచిపోయి కాలుష్య కాసారాలుగా తయారయ్యాయి. ఫలితంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

మూడేళ్లయినా... వెంకటాపురం, శనివారపుపేట, సత్రంపాడు, తంగెళ్లమూడి, చొదిమెళ్ల, కొమడవోలు, పోణంగి గ్రామ పంచాయతీలు ఏలూరు నగరపాలక సంస్థ మూడేళ్ల కిందట విలీనమయ్యాయి. ఈ విలీన గ్రామాల్లో సుమారు లక్షకు పైగా జనాభా ఉన్నారు. వెంకటాపురంలోని హనుమాన్ నగర్, చాటపర్రు రోడ్డులోని బాలాజీనగర్, కామాక్షి నగర్, జయప్రకాశ్‌నగర్ కాలనీ, మాదేపల్లి, కొత్తూరు ఇందిరమ్మ కాలనీలు, తంగెళ్లమూడిలోని రాజరాజేశ్వరి నగర్, లక్ష్మీనగర్, ద్వారకానగర్, భాగ్యనగర్, చొదిమెళ్ల శివారు దొండపాడు, శనివారపుపేటలోని విద్యానగర్, ఆదర్శ నగర్ తదితర ప్రాంతాల్లోని ఇళ్ల స్థలాల మధ్యలో వర్షపునీరు రోజుల తరబడి నిలిచిపోతోంది. ఫలితంగా దోమలు, క్రిమి కీటకాలు వ్యాప్తి చెందుతున్నాయి. వీటి బారిన పడి విషజ్వరాలు ప్రబలుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.


ఓ ఖాళీ స్థలంలో పాచిపెట్టిన మురుగునీరు

గుర్తించేవారేరీ?

నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని ఖాళీ స్థలాలున్నాయో అధికారులు, సిబ్బంది గుర్తించాల్సి ఉంది. అక్కడ అపరిశుభ్రత ఉంటే, స్థల యజమానులకు నోటీసులు ఇవ్వాలి. ఖాళీ స్థలాల్లో నీరు నిలువకుండా మెరక చేయాలని, లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక బోర్డులూ ఏర్పాటు చేయాలి. ఈ ప్రక్రియ ఎక్కడా సాగడం లేదు. 'నగరంలో కాలుష్య కాసారాలుగా మారిన ఖాళీ స్థలాలను గుర్తిస్తాం. యజమానులకు నోటీసులిచ్చి, వాటిని శుభ్రం చేయిస్తాం' అని కమిషనర్ భానుప్రతాప్ తెలిపారు.

'పల్లె పండగ'తో అభివృద్ధికి శ్రీకారం


పెదపాడు: రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ప్రభాకర్

పెదపాడు, న్యూస్‌టుడే: పల్లె పండగతో విరివిగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఏపూరు, కలపర్రు, వట్లూరు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు శనివారం ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. మూడు గ్రామాల్లో సుమారు రూ.కోటి నిధులతో పనులు చేస్తున్నామన్నారు. వీటన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.

దెందులూరు: పల్లె పండగలో భాగంగా తిమ్మనగూడెం శ్మశానవాటిక రోడ్డు నిర్మాణానికి తహసీల్దార్ సుమతి శనివారం శంకుస్థాపన చేశారు.

డీసీఎంఎస్ ద్వారా బాణసంచా విక్రయాలు..

వట్లూరు(పెదపాడు): జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ద్వారా ఏటా దీపావళికి నాణ్యమైన బాణసంచా విక్రయిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రభాకర్ పేర్కొన్నారు. వట్లూరులోని డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాణసంచా విక్రయశాలను శనివారం ప్రారంభించారు. బిజినెస్ మేనేజర్ కృష్ణమోహన్, సహాయ మేనేజర్ సుధాకర్, సభ్యులు పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

22 నుంచి ఆధార్ నవీకరణ.. **దెందులూరు, న్యూస్‌టుడే:** మండలంలో ఈ నెల 22 నుంచి 24 వరకు ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీదేవి తెలిపారు. ఈ శిబిరాల్లో ఆధార్ నమోదు, నవీకరణ చేయనున్నట్లు చెప్పారు. 22న సత్యనారాయణపురం, కొవ్వలి... 23, 24, 25 తేదీల్లో దెందులూరు, కొవ్వలి గ్రామాల్లో శిబిరాలు ఉంటాయన్నారు. ఆయా శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె శనివారం ఒక ప్రకటనలో కోరారు.

నేడు సాంస్కృతిక కళా సమ్మేళనం.. **ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే:** స్థానిక వైఎంహెచ్ఏ హాలులో ఆదివారం సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక కళా సమ్మేళనం నిర్వహించనున్నారు. హేలాపురి కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం జరగనుంది. పెద్ద సంఖ్యలో నగరవాసులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

ఎల్‌హెచ్ఎంఎస్‌తో చోరీలకు అడ్డుకట్ట.. **ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే:** లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టం ద్వారా గృహాల్లో చోరీలకు అడ్డుకట్ట వేయొచ్చని సీసీఎస్ ఎస్సైలు బుద్ధాల శ్రీనివాసరావు, శేఖర్, శ్రీధర్ తెలిపారు. స్థానిక అశోక్‌నగర్‌లోని ఓ బహుళ అంతస్తుల భవనంలోని నివాసితులకు శనివారం ఎల్‌హెచ్ఎంఎస్‌పై అవగాహన కల్పించారు. భవనానికి విధిగా కాపలాదారును నియమించుకోవాలని, సీసీ కెమెరాలు అమర్చుకోవాలని వారు సూచించారు.



క్రీడా సామగ్రి వితరణ.. **గణపవరం, న్యూస్‌టుడే:** క్రీడలతో నూతనోత్తేజం కలుగుతుందని తెదేపా పట్టణాధ్యక్షుడు కూసంపూడి సురేంద్రకుమార్ రాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడాకారులకు దాతల తోడ్పాటుతో శనివారం క్రీడా సామగ్రి అందజేశారు. అంతర్ కళాశాలల కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు జీవన్, దిలీప్, జగదీశ్, గురుప్రసాద్, సంజయ్ కుమార్, సాయిదుర్గ, సిద్ధార్థను అభినందించారు. ఉప ప్రధానాచార్యుడు పి.మధురాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు తప్పనిసరి.. **ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే:** యువతీ, యువకులు తప్పనిసరిగా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ప్రధానాచార్యురాలు పి.మేరీ సూచించారు. స్థానిక సెయింట్ థెరిసా కళాశాలలో సాంఘికశాస్త్ర విభాగం ఆధ్వర్యాన నాయకత్వ లక్షణాలపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముంబయికి చెందిన ఫోరం ఆఫ్ ఫ్రీఎంటర్‌ప్రైజెస్ రీసోర్సు పర్సన్లు వివేక్ పాటకి, క్లారిసా జాతన్న పాల్గొని వివిధాంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణకు హాజరైన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.

అసత్య ప్రచారంపై ఫిర్యాదు.. **గణపవరం, న్యూస్‌టుడే:** ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజుపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీను ఆధ్వర్యాన ఎస్సై మణికుమార్‌కు శనివారం ఫిర్యాదు చేశారు.

విస్తృతంగా పోలీసు సోదాలు


కబాడీగూడెంలో మోహరించిన పోలీసులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రెండో పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, డీఎస్పీ శ్రావణ్‌కుమార్ ఆదేశానుసారం రెండు, మూడో పట్టణ సీఐలు వైవీ రమణ, కోటేశ్వరరావు తమ సిబ్బందితో కలిసి గన్‌బజార్, బంగారునాగన్నవీధి, కబాడీగూడెం, యానాదుల కాలనీ తదితర కాలనీల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. పలువురి ఇళ్లలోకి వెళ్లి సోదాలు నిర్వహించారు. అనుమానితుల గుర్తింపు కార్డులు పరిశీలించి వివరాలు సేకరించారు.

ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం రక్ష.. **ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని.. ప్రమాద సమయంలో అదే ప్రాణాలు కాపాడుతుందని రెండో పట్టణ సీఐ వైవీ రమణ సూచించారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో పలువురు ద్విచక్ర వాహనదారులకు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... రోడ్డు నిబంధనలు విధిగా పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఏలూరు సినిమాలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే

అంబిక డీలక్స్	కమిటీ కుర్రోళ్లు
అంబిక మినీ	రామనగర్ బన్నీ
సాయిబాలాజీ	మా నాన్న సూపర్ హీరో
బాలాజీ	శ్వాగ్
సత్యనారాయణ స్క్రీన్ 1	విశ్వం
సత్యనారాయణ స్క్రీన్ 2	వేట్టయన్
సత్యనారాయణ స్క్రీన్ 3	వేట్టయన్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	దేవర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ఇద్దరు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	డీల్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	వేట్టయన్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	వేట్టయన్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	విశ్వం
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	విశ్వం



అట్లతద్ది ఆరట్లు.. ముద్దపప్పు మూడట్లు!

దెందులూరులోని ఓ కళాశాలలో అట్లతద్దిని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు కళాశాల ప్రాంగణంలో సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. చెట్టు కొమ్మకు ఊయల కట్టి ఊగారు. స్వయంగా అట్లు వేసి పంచుకున్నారు. అట్లతద్ది ఆరట్లు.. ముద్దపప్పు మూడట్లు అంటూ పాటలు పాడుతూ ఉల్లాసంగా గడిపారు.

- న్యూస్‌టుడే, దెందులూరు

ఉమ్మడి కుటుంబాలతో ఆనంద జీవితం


పెదపాడు: అవ్వ, తాతలను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

పెదపాడు, న్యూస్‌టుడే: ఉమ్మడి కుటుంబాలతోనే ఆనందంగా జీవించవచ్చని ప్రధానోపాధ్యాయుడు పసుపులేటి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ అవ్వాతాతల దినోత్సవం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అంతరిస్తున్న ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించాలని కోరారు. అనంతరం వృద్ధులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సమగ్రశిక్షా ఏఎంవో రామారావు, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉప్పాకపాడు(ఉంగుటూరు): ఉప్పాకపాడు ఎంపీపీ పాఠశాలలో అవ్వాతాతల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థుల అమ్మమ్మలు, నాన్నమ్మలు, తాతయ్యలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ఏలూరు విద్యా విభాగం: స్థానిక శర్వాణీ పాఠశాల విద్యార్థుల అవ్వాతాతలకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

పోలవరం
•పోలవరం • చింతలపూడి

వెంకన్నకు వెండి పళ్లెం సమర్పణ

దేవరపల్లి, న్యూస్‌టుడే : తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి ఏలూరు జిల్లా కొయ్యలగూడేనికి చెందిన మండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు రూ.50 వేలు విలువైన వెండి పళ్లెన్ని శనివారం సమర్పించారు. స్థానికులు సుతాపల్లి గోపాలకృష్ణ కుమారులు వెంకటరామారావు, సత్యానంద ఇత్తడి అభిషేకం పళ్లెం, నక్షత్ర హారతి, గంట అందజేశారు. దాతల పేరిట ప్రత్యేక అభిషేకాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.


దేవరపల్లిలో ఆలయ కమిటీకి అందజేస్తున్న దాతలు

మద్ది ఆంజనేయస్వామి సేవలో పెద్దాపురం ఎమ్మెల్యే

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామిని శనివారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప దర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి శేష వస్త్రాలు, జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలను ఈవో ఆర్వీ చందన అందజేశారు. ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. మొక్కులు చెల్లించుకున్నారు. విరాళాలు, టికెట్ల ద్వారా రూ.86వేలు ఆదాయం సమకూరినట్లు ఈవో తెలిపారు.

డీఈగా సుజాత

పోలవరం, న్యూస్‌టుడే: కొవ్వాడ జలాశయ పర్యవేక్షణ డీఈగా ఎం.సుజాత బాధ్యతలు స్వీకరించారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులోని పోలవరం ప్రాజెక్టు కుడికాలువ సబ్‌డివిజన్‌లో పనిచేస్తున్న ఆమెను కొవ్వాడ జలాశయం డీఈగా నియమించారు.


విద్యార్థినులతో మాట్లాడుతున్న బాలరాజు

నాణ్యమైన పోషకాహారం అందించాలి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బుట్టాయగూడెం మండలం తెల్లంవారిగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు పెడుతున్న భోజనం నాణ్యతను పరిశీలించి.. తిని రుచి చూశారు. ప్రధానోపాధ్యాయురాలు వసుంధరమ్మ, వార్డెన్ ఉదయశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని వినతి.. **బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:** మన్యం ప్రాంతంలో ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని పలువురు గిరిజన నిరుద్యోగ యువత కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజును శనివారం కలిసి వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. కోటం లక్ష్మణరావు, నూనె శివాజీ, తెల్లం అజయ్, కారం నవీన్‌కుమార్, తోడం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కుస్తీ పట్టి.. కత్తి దూసి!

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే

కత్తి సాము, కుస్తీ పోటీల్లో జంగారెడ్డిగూడెం చిన్నారులు ప్రతిభ చూపుతున్నారు. పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపారు. ముగ్గురు గురుకులం బాలికలు రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో పలు పతకాలు సాధించారు. స్థానిక ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న అక్కాచెల్లెళ్లు కత్తి సాములో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించి గుర్తింపు తేవడమే తమ ఆశయమని ఆ చిన్నారులు చెబుతున్నారు.

రాష్ట్ర స్థాయిలో తృతీయ..



'విజయవాడలో అక్టోబరు 2న నిర్వహించిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో 55 కేజీల విభాగంలో తృతీయ స్థానంలో నిలిచా. పీడీ విజయలక్ష్మి అందించిన ప్రోత్సాహం, ధైర్యంతో పోటీల్లో పాల్గొంటున్నా. జాతీయ స్థాయిలో రాణించాలని సాధన చేస్తున్నా. పోలీసు అధికారి కావాలన్నది నా లక్ష్యం. కబడ్డీలో జిల్లా స్థాయి జట్టులో కూడా సభ్యురాలిని' అని గురుకులం ఇంటర్ విద్యార్థిని కొత్తూరి దుర్గాభవానీ చెప్పారు.

ప్రిన్సిపల్, పీడీల ప్రోత్సాహంతో..



'కుస్తీ పోటీల్లో జాతీయ స్థాయిలో రాణించి మంచి క్రీడాకారిణిగా గుర్తింపు పొందాలన్నది నా ప్రధాన ఆశయం. విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 68 కేజీల విభాగంలో మూడో స్థానంలో నిలిచా. గురుకులంలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. ప్రిన్సిపల్, పీడీల ప్రోత్సాహంతో చదువుతో పాటు ఆటలు ఆడగలుగుతున్నాను'అని పి.అనూహ్య చెప్పారు.

ఆయా పోటీల్లో ప్రతిభ చూపుతున్న విద్యార్థినులు


కుస్తీలో తలపడుతున్న బాలికలు

మానసికంగా దృఢంగా ఉంటున్నా



'కుస్తీలో రాష్ట్ర స్థాయి పోటీల్లో 76 కేజీల విభాగంలో తృతీయ స్థానంలో నిలవడంతో కాంస్య పతకం సాధించా. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఫిజికల్ డైరెక్టర్ అయి మరింత మంది క్రీడాకారులను తయారు చేయాలనుకుంటున్నా. ప్రస్తుతం గురుకులంలో ఇంటర్ మొదటి ఏడాది చదువుతున్నా. దేహదారుఢ్యంతో పాటు మానసికంగానూ దృఢంగా ఉండటం ఆనందంగా ఉంది'అని జువ్వల సిరి పేర్కొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలని..



కత్తిసాములో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాం. తొమ్మిది, ఆరో తరగతులు చదువుతున్నాం. 2023లో నంద్యాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నాం. జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించడమే మా లక్ష్యం'అని అక్కాచెల్లెళ్లు మానికల శర్వాణి, లోహిత తెలిపారు.


వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విశ్లేషించి.. విజేతగా నిలిచి!

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం జంగారెడ్డిగూడెం భాష్యం ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 'ఇంటర్నెట్ వినియోగంతో లాభ నష్టాలు, విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అన్న అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చక్కటి విశ్లేషణలతో కూడిన వ్యాసాలు రాశారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎల్.జోషిత శ్రీరామలలిత, సీహెచ్ లిఖిత సౌమ్య, కె.నిత్యసంతోషికు పాఠశాల ప్రిన్సిపల్ జె.సూర్యనారాయణ, ఎలిమెంటరీ ప్రిన్సిపల్ పి.రాధికారాణి బహుమతులు అందజేశారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాళ్లు సూర్యనారాయణ, రాధికారాణి తదితరులు

బాలికల బాధ్యత సంరక్షకులదే..

పోలవరం, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో ఉండి చదువుకునే బాలికల బాధ్యత సంరక్షకులదేనని జంగారెడ్డిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్ కిశోర్‌కుమార్ అన్నారు. జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కేఎస్ఆర్ తేజస్వితో కలిసి పోలవరం మండలంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర, బాలికల వసతి గృహాలను శనివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. అక్కడి వసతులు, భోజనం సరఫరా, చదువుల గురించి ఆరా తీశారు. పంకాలు లేవని బాలికలు చెప్పడంతో జడ్జి కిశోర్‌కుమార్ స్పందిస్తూ ఏర్పాటు చేయిస్తామని చెప్పారు. అనంతరం న్యాయమూర్తులు మాట్లాడుతూ బాలికల విషయంలో వసతి గృహాల సంరక్షకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు పంపొద్దని, ఏదైనా జరిగితే అందుకు బాధ్యులు మీరే అవుతారన్నారు. వారి వెంట ఎస్సై పవన్‌కుమార్ తదితరులున్నారు.


బొర్రంపాలెంలో పదార్థాలను పరిశీలిస్తున్న చింతలపూడి న్యాయమూర్తి మధుబాబు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సెల్ అథారిటీ ఛైర్మన్ సీహెచ్ కిశోర్‌కుమార్, జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ తేజస్వి సందర్శించారు. వసతి గృహంలో వసతులు, సమస్యలపై సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో చదివే విద్యార్థులపై బాధ్యతగా ఉండాలని జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ సీహెచ్ కిశోర్‌కుమార్ అన్నారు. జీలుగుమిల్లి గిరిజన బాలుర వసతి గృహం, దర్భగూడెం పీటర్ అండ్ పాల్ పాఠశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వసతులపై ఆరా తీశారు. విద్యార్థి దశ నుంచే


పోలవరం: వసతి గృహం బాలికలతో మాట్లాడుతున్న జడ్జిలు

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. భయాందోళన వీడి ప్రశ్నించే తత్వం అలవర్చుకుంటే హక్కులు కాపాడుకోవచ్చన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సలహాలు, కేసుల పరిష్కారానికి చేయూత అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కేఎస్ఆర్ తేజస్వి, ప్రధానోపాధ్యాయుడు రాజు పాల్గొన్నారు.

టి.నరసాపురం, న్యూస్‌టుడే: టి.నరసాపురం మండలం బొర్రంపాలెం యాబ్రోస్ పిల్లల వసతి గృహాన్ని చింతలపూడి కోర్టు మేజిస్ట్రేట్ సీహెచ్ మధుబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. మేజిస్ట్రేట్ వెంట ఎస్సై ఎం.జయబాబు ఉన్నారు.

కర్మాగారంలో పాము సంచారంతో భయాందోళన

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక వైఎస్సార్‌నగర్ సమీపంలోని ఓ జీడిపిక్కల కర్మాగారంలో నాలుగు అడుగుల రక్తపింజరి(పొడపాము)ని సిబ్బంది గుర్తించారు. భయాందోళన చెందిన సిబ్బంది జంగారెడ్డిగూడెం స్నేక్ సేవియర్ సొసైటీ అధ్యక్షుడు చదలవాడ క్రాంతికి సమాచారం అందించడంతో.. అతడు వచ్చి పామును చాకచక్యంగా పట్టుకున్నాడు. ఇది చాల ప్రమాదకరమైందని, అటవీ ప్రాంతంలో విడిచిపెట్టినట్లు తెలిపారు.



పట్టభద్రుల ఓట్ల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ

కామవరపుకోట (జంగారెడ్డిగూడెం), న్యూస్‌టుడే: పట్టభద్రుల ఓట్ల నమోదుపై కూటమి పార్టీ నాయకులు, క్లస్టర్, బూత్ ఇన్‌ఛార్జిలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. కామవరపుకోటలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, కిలారు సత్యనారాయణ, బొంతు వెంకటేశ్వరరావు, లక్ష్మణరావు, కోనేరు వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

చింతలపూడి, న్యూస్‌టుడే: డిగ్రీ పూర్తిచేసిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. చింతలపూడి, లింగపాలెం మండలాల తెదేపా నాయకులు, కార్యకర్తలకు పట్టభద్రుల ఓట్ల నమోదుపై చింతలపూడిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నవంబరు 1, 2021లోపు డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థుల ఇళ్లకు వెళ్లి వారు ఓటు హక్కు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. జగ్గవరపు ముత్తారెడ్డి, అట్లూరి శ్రీనివాసరావు, రాజశేఖర రెడ్డి, ధర్మరాజు పాల్గొన్నారు.


కామవరపుకోటలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్

రూ.లక్ష సభ్యత్వం తీసుకున్న గోపీనాథ్.. పట్టాయిగూడేనికి చెందిన మాజీ సర్పంచి సూరపనేని గోపీనాథ్ రూ.లక్ష చెల్లించి ఎమ్మెల్యే రోషన్‌కుమార్ సమక్షంలో తెదేపా జీవిత కాల సభ్యత్వం తీసుకున్నారు.

వేలేరుపాడు, న్యూస్‌టుడే: డిగ్రీ ఉత్తీర్ణులై మూడు సంవత్సరాలు పూర్తయిన పట్టభద్రులు బాధ్యతగా ఓటు నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ డీవీ సత్యనారాయణ పేర్కొన్నారు.

ఇదేనా శుభ్రత?

వేలేరుపాడు, న్యూస్‌టుడే: తాట్కూరుగొమ్ము పంచాయతీ వసంతవాడలో తాగునీటి ట్యాంకు వద్ద నిత్యం వృథాగా తాగునీరు పోవడంతో పరిసరాలు గడ్డి మొక్కలతో అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. పైపులు పగిలి నీరు నిలవడంతో మురుగు పారక దుర్వాసన, దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి రాంబాబు వద్ద ప్రస్తావించగా త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.



వేంకటేశ్వరస్వామికి విశేష పూజలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. పొన్నాడ లోవకుమారి కుటుంబ సభ్యులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.



దారులకు నిధులు.. కదలని మురుగు!

టి.నరసాపురం, న్యూస్‌టుడే: మండలంలోని పలు పంచాయతీల్లో ఏళ్ల తరబడి మౌలిక వసతులు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సరైన డ్రెయినేజీలు లేక మురుగు, వర్షపు నీరు రోజుల తరబడి రహదారులపై తిష్ఠ వేస్తోంది. దీంతో అంటు వ్యాధుల ప్రబలుతాయని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

టి.నరసాపురం మండలంలోని 15 పంచాయతీల్లో సుమారు 50 వరకు గ్రామాలు ఉన్నాయి. వాటిలో అక్కడక్కడ అంతర్గత రహదారులు ఉన్నా.. డ్రెయినేజీలు లేవు. గత పదేళ్లలో ప్రధాన గ్రామాల్లో సీసీ రహదారులకే ప్రాధాన్యం ఇచ్చారే తప్ప.. మురుగు పారే సౌకర్యం కల్పించలేదు.


అల్లంచర్లరాజుపాలెంలో సీసీ రహదారిపై నిలిచిన నీరు


తిరుమలదేవిపేటలో..

వర్షా కాలం వస్తే వీధులన్నీ మురికి కూపాలుగా మారుతున్నాయి. దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం 'పల్లె పండగ' కార్యక్రమంలో సీసీ రహదారుల నిర్మాణాలకు రూ.5 కోట్లు గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేసింది. వాటితో పాటు డ్రెయినేజీల నిర్మాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

మురుగు సమస్య తలెత్తకుండా చర్యలు

'ప్రభుత్వం ఈ దఫా సీసీ రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చింది. అలాగే పంచాయతీ, మండల, జిల్లా పరిషత్తు నిధుల లభ్యతను బట్టి డ్రెయినేజీల నిర్మాణాలకు చర్యలు చేపడతాం'అని ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు

గ్రామాల వారీగా విడుదలైన నిధులు

పంచాయతీ	నిధులు (రూ.లక్షల్లో..)
టి.నరసాపురం	70
అల్లంచర్లరాజుపాలెం	40
అప్పలరాజుగూడెం	20
బండివారిగూడెం	30
బంధంచర్ల	03
బొర్రంపాలెం	40
ఏపీగుంట	30
కేతవరం	25
మక్కినవారిగూడెం	60
మర్రిగూడెం	45
రాజుపోతేపల్లి	25
తెడ్లం	20
తిరుమలదేవిపేట	67
వల్లంపట్ల	30
వెలగపాడు	---

పిడుగుపాటుకు మేకలు మృతి

కుక్కునూరు, న్యూస్‌టుడే: పిడుగుపడి తొమ్మిది మేకలు మృతిచెందిన సంఘటన శనివారం సాయంత్రం దాచారం గ్రామంలో చోటుచేసుకుంది. సాయంత్రం సమయంలో ఉరుములు, మెరుపులతో కూడి భారీ వర్షం కురిసింది. ఆ సమయంలో గ్రామానికి చెందిన వర్సా వీరాస్వామి అనే గిరిజనుడి దొడ్డి సమీపంలో పిడుగుపడింది. ఆ ప్రభావానికి అందులో ఉన్న మేకల్లో తొమ్మిది అక్కడికక్కడే మృతిచెందాయి. అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.

వివాహిత అదృశ్యం

జంగారెడ్డిగూడెం, పట్టణం, న్యూస్‌టుడే: జీడి గింజల కర్మాగారంలో ఈ నెల 17న కూలి పనికి వెళ్లిన వివాహిత తిరిగి ఇంటికి రాలేదని, ఆచూకీ తెలపాలని కోరుతూ ఆమె భర్త శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

స్థల వివాదం: మహిళపై దాడి

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం బీసీ కాలనీలో స్థల వివాదంలో దోర్నాల వరలక్ష్మి అనే మహిళపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు.. వరలక్ష్మి తాతకు చెందిన మూడు సెంట్ల స్థలాన్ని పంతుల సుబ్బారావు ఉపయోగించుకుంటున్నారు. దీనిపై కొన్నేళ్లుగా వివాదం నడుస్తోంది. శుక్రవారం పెద్దల సమక్షంలో ఒప్పందం కుదిరింది. అదే రోజు రాత్రి ఇంటి వద్ద వరలక్ష్మి ఒంటరిగా ఉన్న సమయంలో పంతుల సరోజిని వెళ్లి దుర్భాషలాడింది. ముంగర వెంకటేశులు, సత్యనారాయణ అనే వ్యక్తులు రాళ్లతో దాడి చేయడంతో గాయపడింది. ఆమెను చికిత్స నిమిత్తం పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేర్చారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ చెప్పారు.

భూ సమస్యలపై అర్జీలు

కామవరపుకోట (జంగారెడ్డిగూడెం), న్యూస్‌టుడే: భూముల రీసర్వే సమయంలో తలెత్తిన సమస్యలను గ్రామ సభల్లో పరిష్కరించుకోవాలని కామవరపుకోట తహసీల్దారు ఎలీషా అన్నారు. మండలంలోని రాజునాగులపల్లి పరిధిలో జరిగిన రీసర్వేకు సంబంధించి శనివారం గుంటుపల్లిలో నిర్వహించిన గ్రామ సభలో 17 మంది అర్జీలు అందించారు. ✦ జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెంలో జరిగిన సభలో 43 మంది అర్జీలు ఇచ్చారని డీటీ రమేశ్ తెలిపారు.

చింతలపూడి, న్యూస్‌టుడే: మండలంలోని రంగాపురం ఖండ్రికలో నిర్వహించిన గ్రామసభలో రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరించారు.

లింగపాలెం, న్యూస్‌టుడే: రంగాపురం పంచాయతీ పరిధి పోచవరం గ్రామ సభలో అయిదుగురు రైతులు అర్జీలు అందించారు.

పోలవరం, న్యూస్‌టుడే: ప్రగడపల్లిలో గ్రామ సభ నిర్వహించారు. తహసీల్దార్ సాయిరాజు పాల్గొన్నారు. సమస్యలుంటే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఉత్తమ సేవలతో గుర్తింపు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఉత్తమ సేవల ద్వారానే ఉద్యోగులకు మంచి గుర్తింపు వస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. కేఆర్‌పురం ఐటీడీఏలో పనిచేస్తూ కాకినాడ బదిలీ అయిన వెలుగు ఏపీడీ మడి నాగేశ్వరరావుకు శనివారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఐటీడీఏ మేనేజరు ప్రకాశరావు, ప్రత్యేక ఉప కలెక్టర్ శ్రీనుకుమార్, డీవైఈవో కలుము నీలయ్య, పర్యవేక్షకురాలు సృజన, ఏఎంవో శిరమయ్య తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: కాలువలు, వాగుల్లో ఉచితంగా ఇసుక తెచ్చుకునేందుకు అవకాశం కల్పించినందుకు ట్రాక్టర్లు, ఎడ్లబండ్ల యజమానులు, కూటమి నాయకులు శనివారం స్థానిక బైపాస్‌లోని శ్రీనివాసపురం కూడలిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. నాయకులు పెనుమర్తి రామ్‌కుమార్, షేక్‌ముస్తఫా, నంబూరి రామచంద్రరాజు, గుమ్మడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత ఇసుకతో మేలు.. ఉచిత ఇసుకతో సామాన్యులు, భవన నిర్మాణ రంగ కార్మికులకు మేలు జరుగుతుందని తెదేపా పట్టణ అధ్యక్షుడు రావూరి కృష్ణ అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కూటమి ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. నాయకులు కె.శ్రీనివాసరావు, రమాదేవి, టి.జ్యోతి, రాజ్‌పాల్‌కుమార్, రాజాన పండు, అంబేడ్కర్, తాతాజీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గిరి పల్లెల్లో చదువులు ప్రశ్నార్థకం

కుక్కునూరు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా, ఇంకా విద్య, వైద్యం వంటి మౌలిక వసుతులకు నోచుకోని పల్లెలు ఉండటం బాధించే అంశం అని సీపీఐ జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య అన్నారు. శనివారం రెడ్డిగూడెంతోగు గ్రామంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా గిరిజన పల్లెల్లో ఇప్పటికీ విద్య అందని వస్తువుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాచారి, రమణరాజు, కూరాకుల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: బొరగం

పోలవరం, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ట్రైకార్ సంస్థ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. 'పల్లె పండగ' కార్యక్రమంలో భాగంగా పోలవరం, పట్టిసీమ, కొత్తపట్టిసీమ, గూటాల పంచాయతీల్లో ఉపాధి నిధులు రూ.26.75 లక్షలతో చేపట్టే ఏడు సీసీ రహదారుల నిర్మాణానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎంపీపీ ఎస్.వెంకటరెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.


పట్టిసీమలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన.. **చింతలపూడి, న్యూస్‌టుడే:** 'పల్లెపండగ' కార్యక్రమంలో భాగంగా ప్రగడవరం, అల్లిపల్లి గ్రామాల్లో సీసీ రహదారులకు తెదేపా నాయకులు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, తాళ్లూరి చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

టి.నరసాపురం, న్యూస్‌టుడే: మండలంలోని తిరుమలదేవిపేట, మధ్యాహ్నపువారిగూడెం గ్రామాల్లో ఉపాధి నిధులు రూ.70 లక్షలతో చేపట్టే సీసీ రహదారుల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. సర్పంచి గొల్లపల్లి సరోజిని, నాయకుడు తోట లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై..

కుక్కునూరు, న్యూస్‌టుడే: తెలంగాణ సరిహద్దు అటవీ ప్రాంతంలో నాటుసారా స్థావరాలపై కుక్కునూరు పోలీసులు శనివారం దాడులు చేశారు. ఈ సందర్భంగా 10 లీటర్ల నాటుసారా, 1500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు సీఐ రమేశ్‌కుమార్ తెలిపారు.

కుండపోత వర్షం

పోలవరం, న్యూస్‌టుడే: మండలంలో శనివారం మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రతతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలు సాయంత్రం కురిసిన వర్షానికి కాస్త ఊరట చెందారు. దాదాపు రెండు గంటల పాటు వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో ప్రజలు హడలిపోయారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై పి.రామకృష్ణ అన్నారు. పట్టణంలోని కొత్తబస్టాండ్ కూడలి వద్ద ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు శనివారం ఆయన అవగాహన కల్పించారు.

కుక్కునూరు, న్యూస్‌టుడే: ఆటోవాలాలు వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై రామకృష్ణ సూచించారు. కుక్కునూరులోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ వెనుక కుటుంబం ఉందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. నాయకుడు వెంకటేశ్వర్లు, నాగేంద్రరావు, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.


ముఖ్య రహదారికి మోక్షం..!

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మండల కేంద్రం కొయ్యలగూడెంలో కీలకమైన రహదారి ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోక స్థానికులు పడుతున్న అగచాట్లు అన్నీఇన్నీ కావు. కన్నాపురం రహదారిని కలుపుతూ తహసీల్దార్ కార్యాలయం పక్క నుంచి కంకర చెరువు గట్టు మీదుగా సుమారు 200 మీటర్ల పొడవునా గుంతలతో అధ్వానంగా ఉంది. ఎక్కడికక్కడ మురుగు చేరి చెత్త నిల్వలతో నడిచి వెళ్లాలన్నా వీలు లేని దుస్థితి నెలకొంది. డ్రెయిన్ సదుపాయం కూడా సక్రమంగా లేదు. ఏళ్ల తరబడి సమస్య నెలకొన్నా పట్టించుకున్న నాథుడే లేరు. 'పల్లె పండగ' కార్యక్రమంలో భాగంగా రహదారిని సిమెంట్‌గా అభివృద్ధి చేయడానికి ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షలు మంజూరయ్యాయి. ఆయా పనులను త్వరలో చేపడతామని పంచాయతీరాజ్ ఏఈ సురేశ్ తెలిపారు. ముఖ్య రహదారికి ఎట్టకేలకు మోక్షం కలగడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పనులు పూర్తయి ఏడాదైనా..!

పోలవరం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.1.39 కోట్లతో ఎనిమిది అదనపు తరగతి గదుల నిర్మాణం ప్రారంభించారు. పునాదులు వరకు వచ్చాక నిధులు రూ.59 లక్షలకు కుదించి నాలుగు గదులకే పరిమితం చేశారు. అయితే భవన నిర్మాణం పూర్తయి ఏడాది కావస్తోంది. రంగులు వేసి విద్య శాఖకు అప్పగించాల్సి ఉండగా.. ఆ విషయాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారింది. దీనిపై పనులు పర్యవేక్షిస్తున్న ఇంజినీరింగ్ అసిస్టెంట్ హరిరాంబాబు మాట్లాడుతూ కొద్ది రోజుల్లో రంగులు వేసి భవనాన్ని విద్యాశాఖ అధికారులకు అప్పగిస్తామని చెప్పారు.



నూజివీడు

• నూజివీడు • కైకలూరు

వసతిగృహాల ఆకస్మిక తనిఖీ


పరిశీలిస్తున్న న్యాయమూర్తి లక్ష్మి

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి ఎస్సీ బాలికల, బీసీ బాలుర వసతి గృహాలను మండల లీగల్ సర్వీసెస్ కమిటీ అధ్యక్షురాలు వీవీఎన్‌వీ లక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. వసతిగృహాల్లో విద్యార్థులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వాళ్లకు అందుతున్న సరకులు, వసతిగృహాల్లో తాగునీరు, బెడ్‌లు, వాడుక నీరు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. న్యాయవాదులు పవన్‌కాంత్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూలిన చెట్టు.. నిలిచిన రాకపోకలు



ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెదకామనపూడి వద్ద వడాలి-చిగురుకోట ప్రధాన రహదారిపై శనివారం మధ్యాహ్నం చెట్టు కూలింది. రహదారిపై అడ్డంగా పడిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పలువురు ముదినేపల్లి, కానుకొల్లు, లింగాల మీద చిగురుకోటకు చుట్టూ తిరిగి వెళ్లారు. సమాచారం అందుకున్న సర్పంచి సైదాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచి పెరుమాళ్ల సత్యనారాయణ తదితరులు చెట్టును తొలగించి వాహనాల రాకపోకలు పునరుద్ధరించారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయండి

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే: విజయవాడలో ఈ నెల 22న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో సదస్సు కరపత్రాలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 22న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి.రాజు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ఘంటా పాపారావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.లెనిన్, పి.సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

ఏళ్లు గడుస్తున్నా.. సౌకర్యాలు సున్నా


చెప్పులు చేతితో పట్టుకుని బురదలో చిన్నారుల ఇక్కట్లు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కాలనీలను ఊళ్లుగా మారుస్తానన్న గత వైకాపా ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా ఉన్న కాలనీలకు కనీసం రూపాయి విదల్చకపోవడంతో నేటికి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. అయిదేళ్ల పాలనలో గుప్పెడు మట్టి సైతం వేయకపోవడంతో నేటికి మోకాలులోతు బురదలో కాలనీవాసులు రాకపోకలు సాగిస్తున్నారు. వర్షం వస్తే ముంపు నీటితో సహవాసం చేస్తున్నారు. కూటమి పాలనలోనైనా తమ సమస్యలు తీరతాయనే ఆశతో ఎదురు చూస్తున్నారు.

ఎన్నిసార్లు విన్నవించినా..

ముదినేపల్లి మండలం పేరూరులో సుమారు 15 ఏళ్ల కిందట మంచినీటి చెరువు వద్ద కాలనీ ఏర్పాటు చేశారు. సుమారు 50 కుటుంబాలకు స్థలాలు పంపిణీ చేశారు. అప్పుడు సరైన సౌకర్యాలు లేకపోవడంతో అంతంతమాత్రంగానే నిర్మాణాలు చేసుకున్నారు. ఆ తర్వాత అష్టకష్టాలు పడి, అప్పులు చేసి దాదాపు 40 మంది ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకున్నారు. అయితే కాలనీలో కచ్చా డ్రెయిన్లు, రహదారులు నిర్మించాలని గత అయిదేళ్ల కాలంలో అనేక సార్లు కాలనీవాసులు వినతి పత్రాలు అందించారు. అయినా స్పందించకపోవడంతో నేటికి మురుగుతో సావాసం, మోకాలులోతు బురదలో కాలనీవాసులు రాకపోకలు సాగిస్తున్నారు. దీనిపై సర్పంచి పుట్టి మాధవీ మాట్లాడుతూ.. కాలనీలోని అయిదు రహదారులకు అంచనాలు రూపొందించామన్నారు. అనుమతులు రాగానే పనులు చేయిస్తామన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. అసంపూర్తిగా పనులు!


గోపవరంలో సచివాలయ భవనం దుస్థితి


చింతలవల్లిలో వెల్‌నెస్ సెంటర్

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రజల వద్దకే పాలన తీసుకువస్తామంటూ గత పాలకులు గొప్పలు పలికారు. గ్రామ సచివాలయాలతో పాటు రైతు సేవా కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య ఉప కేంద్రాలు, డిజిటల్ గ్రంథాలయాల, బల్క్ మిల్క్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రజల అవస్థలు తీర్చుతామన్నారు. కానీ ప్రతి గ్రామంలో అసంపూర్తి భవనాలు మాత్రమే కనిపిస్తున్నాయి. నిర్మాణాలు చేపట్టిన గుత్తేదారులకు బిల్లులు సక్రమంగా చెల్లించకపోవడంతో పనులు నిలిపేశారు. ప్రస్తుతానికి నిధులున్నా అధికారులు మాత్రం భవనాలు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో భవన నిర్మాణ పనులు నత్తతో పోటీ పడుతున్నాయి. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. నిధులు ఉన్నాయని, పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.


మండలంలో ఇలా..

	మొత్తం	పూర్తయినవి
గ్రామ సచివాలయం	16	13
రైతు సేవా కేంద్రాలు	16	11
హెల్త్ క్లినిక్‌లు	13	02
డిజిటల్ గ్రంథాలయాలు	16	01
బల్క్ మిల్క్ కేంద్రాలు	08	01

ఈవోపీఆర్డీ సేవలు అభినందనీయం

మండవల్లి, న్యూస్‌టుడే: కొల్లేరు వరదల సమయంలో నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తూ ఈవోపీఆర్డీగా ఆనంద్‌బాబు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని ప్రజాస్వామ్య ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ భాస్కరరావు, అప్పారావు అన్నారు. ఇటీవల ఆగిరిపల్లికి ఈవోపీఆర్డీగా వెళ్లిన ఆనంద్‌బాబుకు శనివారం వీడ్కోలు పలికి సన్మానించారు. అనంతరం నూతనంగా వచ్చిన ఈవోపీఆర్డీ శేఖర్‌ను అభినందించారు.

పైపై మెరుగులు.. భవనంపై మొక్కలు



నూజివీడు పట్టణంలోని ఎస్ఆర్ఆర్ బాలుర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల భవనాలు నిర్లక్ష్యం నీడలో శిథిలావస్థకు చేరాయి. గత వైకాపా పాలనలో పాఠశాల అభివృద్ధికి సుమారు రూ.1.28 కోట్ల నాడు-నేడు కింద నిధులు మంజూరయ్యాయి. రికార్డుల్లో ఖర్చు చేసినట్లు చూపారు. వాటిని వినియోగించి పైపై మెరుగులు దిద్ది తూతూ మంత్రంగా పనులు చేసి మమ అనిపించారు. పాఠశాల వెనుక భాగంలో భవనానికి కనీసం రంగులు లేక గోడలపై మొక్కలు పెరుగుతున్నాయి. దీంతో శ్లాబు నుంచి నీరు లీకవుతుందని విద్యార్థులు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, నూజివీడు పట్టణం**

మంత్రి చొరవతో బస్సు ఏర్పాటు


స్వాగతం పలుకుతున్న నాయకులు, స్థానికులు

ముసునూరు, న్యూస్‌టుడే: మంత్రి కొలుసు పార్థసారథి చొరవతో నూజివీడు నుంచి ముసునూరు మండలం చింతలవల్లి, చెక్కపల్లి, రమణక్కపేట మీదుగా హైదరాబాద్ వెళ్లే బస్సును గ్రామస్థుల కోరిక మేరకు శుక్రవారం రాత్రి నుంచి ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ కొండా దుర్గాభవాని, రంగు ఆంజనేయులు, పాశం నాగబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా తమ గ్రామానికి హైదరాబాద్ వెళ్లే బస్సును ఏర్పాటు చేయాలని అధికారులకు వినతిపత్రాలు అందజేసిన పట్టించుకోలేదన్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ప్రత్యేక చొరవ తీసుకొని.. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గ్రామానికి బస్సు సర్వీసు ఏర్పాటు చేయించారన్నారు. ఈ మేరకు గ్రామస్థులు బస్సుకు స్వాగతం పలికారు. అనంతరం కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. సమస్య పరిష్కరించినందుకు మంత్రికి గ్రామస్థులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

పాడి రైతులకు అండగా ప్రభుత్వం


నట్టల నివారణ మందు వేస్తున్న నాయకులు

ముసునూరు, న్యూస్‌టుడే: పాడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి గద్దె రఘుబాబు, సర్పంచి చలసాని దామోదరరావు, మేదరమెట్ల సురేంద్ర అన్నారు. శనివారం ముసునూరు మండలం గుడిపాడులో గొర్రెలు 900, మేకలు 700, వలసపల్లిలో గొర్రెలు 300, మేకలు 200 పశువైద్యుడు ఎం.చైతన్య ఆధ్వర్యంలో ఉచితంగా నట్టల నివారణ మందు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యుడు మాట్లాడుతూ.. రైతులు తమ పశువులకు తప్పనిసరిగా నట్టల నివారణ మందులను వేయించాలని సూచించారు. కార్యక్రమంలో పి.వీర్రాజు, ఎం.రత్నవర్ధన్, వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రణాళిక

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పటిష్టమైన ప్రణాళిక రూపొందించనున్నట్లు ఆర్డీవో ఎం.వాణి అన్నారు. నూజివీడులో సీడీపీవో నూరాణి ఆధ్వర్యంలో శనివారం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఛైల్డ్ రైస్ అడ్వకసీ ఫౌండేషన్(సీఆర్ఏఎఫ్) అనే సంస్థతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దాంట్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీవో మాట్లాడుతూ.. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలను సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యే రీతిలో వివరించనున్నట్లు తెలిపారు. అవగాహన లేకపోవడంతోనే ఇప్పటికీ అక్కడక్కడ బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళాభివృద్ధి శాఖ ఏలూరు జిల్లా పీడీ పద్మావతి, డీసీపీవో సూర్య చంద్రమణి, డీఎస్పీ కేవీవీఎన్‌వీ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్డీవో వాణి

సృజనకు మెరుగు

‘ఈనాడు’ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే: నూజివీడు మండలం గొల్లపల్లిలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో ‘ఈనాడు’ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు శనివారం నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలకు పర్యవేక్షకులు, న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు బి.ప్రియాంక, సీహెచ్ విజయ, లక్ష్మి, భాగ్యరాజు వ్యవహరించారు. అనంతరం మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులైన మండపాక కావ్య, గంధం సాయి నివేద్య, గొల్లపల్లి అభిషేక్‌లకు ప్రిన్సిపల్ రత్నశేఖర్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.


గొల్లపల్లి న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు


విజేతలతో కుమార్ స్కూల్ ప్రిన్సిపల్ వెంకటకుమార్, ఉపాధ్యాయులు

నూజివీడు కుమార్ పాఠశాలలో.. నూజివీడు పట్టణంలోని కుమార్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ‘ఈనాడు’ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో 126 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను ఉపాధ్యాయులు కత్తుల అజేయ్, జమ్ముల రజనీ, నల్లమోతు సురేష్, షేక్ హుస్సేన్‌బీ, కోట కనకదుర్గ, కంచర్ల విజయబాబు, శ్రీలక్ష్మి, రవి పర్యవేక్షించారు. న్యాయనిర్ణేతలుగా జె.రజని, కె.అజయ్, కనకదుర్గ, జ్యోతి వ్యవహరించారు. అనంతరం మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు కె.ధోని, జి.హిమశ్రీ, కె.డింపుల్‌లకు పాఠశాల ప్రిన్సిపల్ పిన్నమనేని వెంకట కుమార్ బహుమతుల ప్రదానం చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు


మాట్లాడుతున్న సీఐ రవికుమార్

కైకలూరు, న్యూస్‌టుడే: దీపావళి సమీపిస్తున్న తరుణంలో బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పసరిగా తీసుకోవాలని కైకలూరు సర్కిల్, పట్టణ సీఐలు కె.రవికుమార్, పి.కృష్ణ అన్నారు. ఈమేరకు స్థానిక పోలీసు సర్కిల్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. టపాసుల విక్రయదారులు కైకలూరు మార్కెట్ యార్డు ప్రాంగణంలో బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆర్డీవో కార్యాలయంలో తగిన రుసుము చెల్లించి ముందస్తు అనుమతులు పొందాలన్నారు. ఇప్పటి వరకు 12 దుకాణాలకు అర్జీలు వచ్చాయని, దుకాణాల ఏర్పాటు సమయంలో అగ్నిప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లోను పండగను వివాదాలకు తావు లేకుండా నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామీణ ఎస్సై రాంబాబు పాల్గొన్నారు.

శిరస్త్రాణంతో ప్రాణాలకు రక్షణ

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించడంతో ప్రమాదాలకు గురైన సమయంలో ప్రాణాలకు రక్షణ ఉంటుందని ఎస్సై కె.శుభశేఖర్ అన్నారు. ఆగిరిపల్లి పెద్ద కొతాయి కూడలిలో శనివారం సాయంత్రం సైబర్ నేరాలు, రహదారి ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్టులు, మత్తు పదార్థాల పార్శిళ్లు వచ్చాయని సైబర్ కేటుగాళ్లు నమ్మించి మోసం చేస్తున్నారని, వాటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మండవల్లి, న్యూస్‌టుడే: వాహనదారులు నిబంధనలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చని ఎస్సై రామచంద్రరావు అన్నారు. చావలిపాడు రైల్వే గేటు సమీపంలో శనివారం వాహన తనిఖీలు నిర్వహించి.. యువతకు కౌన్సెలింగ్ ఇచ్చారు. గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు.

అంబేడ్కర్ విగ్రహం తొలగించారంటూ ఆందోళన


ఆందోళన చేస్తున్న నాయకులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఎటువంటి ముందస్తు సమాచారమివ్వకుండా రాజకీయ నాయకుల విగ్రహాలతో పాటు అవమానకరంగా అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక బస్టాండు ఎదురుగా అంబేడ్కర్ విగ్రహం తొలగించిన ప్రదేశం వద్ద శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడి నుంచి మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి డీటీ పవన్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. తహసీల్దారు రావాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని వారు పట్టుబట్టారు. దీంతో తహసీల్దారు జె.సుభానీ వెళ్లి వారితో మాట్లాడారు. రెండు రోజుల్లో ఎన్‌హెచ్ అధికారులతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కరిస్తామని తహసీల్దారు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

‘పల్లె పండగ’తో గ్రామాల్లో అభివృద్ధి


కొవ్వాడలంక: శంకుస్థాపన చేస్తున్న నాయకులు


బొమ్మినంపాడులో..

మండవల్లి, న్యూస్‌టుడే: పల్లె పండగతో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని వడ్డీసాధికార రాష్ట్ర కన్వీనర్ బలే ఏసురాజు అన్నారు. కొవ్వాడలంకలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సర్పంచి తిరుపతి వెంకన్న, నాయకులు ముంగర మల్లికార్జునరావు, ఘంటసాల రామోహనరావు తదితరులు పాల్గొన్నారు.

కలిదిండి: కూటమి ప్రభుత్వంలోనే రహదారుల అభివృద్ధి సాధ్యమని సర్పంచి పెరుమాళ్ల భోగేశ్వరరావు అన్నారు. అమరావతిలో రూ.7.27 లక్షలతో నిర్మించనున్న రహదారి పనులకు భూమి పూజ చేశారు. తిరుపతిరావు, సత్తిబాబు పాల్గొన్నారు.

ముదినేపల్లి: కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లకూ మహర్దశ పట్టిందని తెదేపా నేత కొడాలి వినోద్ అన్నారు. బొమ్మినంపాడు, వణుదుర్రు, అప్పారావుపేటలో సీసీ రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణ, వీరమల్లు నరసింహారావు, దుక్కిపాటి శేషుబాబు, దావు నాగరాజు, యర్రా రాంబాబు పాల్గొన్నారు.

కైకలూరు, న్యూస్‌టుడే

సమస్య: మండలంలోని ఆటపాక జడ్పీ బాలికల పాఠశాల ఎదురుగా కొంత మంది చెత్త పడేస్తున్నారు. చెత్త, వ్యర్థాల కారణంగా విద్యార్థులతో పాటు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. **- సింహాచలం, ఆటపాక**

సమాధానం: వెంటనే చెత్త, వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- రవికిరణ్, పంచాయతీ కార్యదర్శి**

చాట్రాయి, న్యూస్‌టుడే

సమస్య: చనుబండలో కొర్లమండ రహదారి అధ్వానంగా మారింది. రాత్రి సమయంలో మరింత ఇబ్బందిగా ఉంటుంది. రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీలు లేక రహదారిపై నీరు నిలిచి గోతులు విస్తరిస్తున్నాయి. **- వెంకటేశ్వరరావు, చనుబండ**

సమాధానం: రహదారుల మరమ్మతులకు అంచనాలు సిద్ధం చేశాం. త్వరలోనే పూర్తి స్థాయిలో పనులు చేసి, ఇబ్బందులను తీరుస్తాం. **- సీహెచ్.బాబూరావు, డీఈ, ర.భ. శాఖ, నూజివీడు**

ముసునూరు, న్యూస్‌టుడే

సమస్య: గోపవరంలో రహదారుల పక్కన చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. **- నారాయణ, స్థానికుడు**

సమాధానం: సిబ్బందిని పంపించి వెంటనే శుభ్రం చేయిస్తాం. **- ఆర్.వెంకటేశ్వరావు, కార్యదర్శి**

భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు


కొర్లగుంటలో అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

కలిదిండి, న్యూస్‌టుడే: రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు రామకృష్ణ అన్నారు. తాడినాడలో శనివారం రీ సర్వే గ్రామ సభ నిర్వహించారు. ఆర్ఐ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయి: పోతనపల్లిలో నిర్వహించిన గ్రామ సభలో తహసీల్దారు దాసరి ప్రశాంతి పాల్గొని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. నాయకులు వై.బాలస్వామి, దారావతూ మంగయ్య, లావూరి వెంకటేశ్వరరావు, కొసరాజు అబ్బులు, మల్లికార్జునరావు, తుమ్మలపల్లి పాపారావు పాల్గొన్నారు.

ముసునూరు: ఇన్‌ఛార్జి తహసీల్దార్ శర్మ కొర్లగుంటలో అర్జీలు స్వీకరించారు. సర్పంచి నక్కనబోయిన సత్యనారాయణ, వీఆర్వో పద్మ, నిమ్మగడ్డ శివశంకర్, కార్యదర్శి రాకేశ్ పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: తహసీల్దారు పీఎస్వీ ప్రసాద్ వడ్లమానులో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. అర్జీలు స్వీకరించారు. ఉప తహసీల్దారు పి.మరియన్న, ఆర్ఐ యూనస్, మండల సర్వేయర్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి: వడాలి, పెదకామనపూడి, చిగురుకోటలో రీ సర్వే గ్రామసభలు నిర్వహించారు. తెదేపా నియోజకవర్గ సమన్వయ కమిటీ ఇన్‌ఛార్జి వీరమల్లు నరసింహారావు, తహసీల్దారు సుభానీ, రీ సర్వే డీటీ ఉద్దగిరి ప్రసాద్, వీఆర్వో పద్మ పాల్గొన్నారు.


తాడినాడ: అవగాహన కల్పిస్తున్న రామకృష్ణ

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	దేవర
సత్యనారాయణ మినీ	జనక అయితే గనక
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	....
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	విశ్వం
ద్వారక సినిమాస్ స్క్రీన్3	వేట్టయన్
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	మార్టిన్
కైకలూరు	
విజయలక్ష్మి జీ3 సినిమాస్	దేవర
మాగంటి సినిమాస్	వేట్టయన్
శ్రీవెంకటరమణ సినిమాస్	విశ్వం
ముదినేపల్లి: పూర్ణిమ	దేవర

బకాయిలు సత్వరమే చెల్లించాలి

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే: నూజివీడు పట్టణంలో సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం శనివారం ఫెడరేషన్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొక్కెరగడ్డ సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులకు రావాల్సిన రూ.25 వేల కోట్లు సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేశారు. డీఏ ఎరియర్స్, సరెండర్ లీవులు, సీపీఎస్ ఉద్యోగులకు అందాల్సిన డీఏ బకాయిలు నగదు రూపంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అవ్వాతాతల వేడుక


అయ్యవారిరుద్రవరంలో అమ్మమ్మ, నానమ్మల కాళ్లకు మొక్కుతున్న విద్యార్థులు

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం గోపవరం మండల ప్రాథమిక పాఠశాలలో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించారు. విద్యార్థుల అమ్మమ్మలు, తాతయ్యలు పాల్గొన్నారు.

మండవల్లి: మండవల్లి మండలం అయ్యవారిరుద్రవరం హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో హెచ్ఎం పిచ్చోడు, ఉపాధ్యాయురాలు జయశ్రీ విద్యార్థులతో పాదాభివందనం చేయించారు.

నూజివీడు పట్టణం: నూజివీడు పట్టణంలోని ఎస్ఆర్ఆర్ బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలలో, గొల్లపల్లిలో శ్రీఅన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు.

దివ్యాంగుల పాఠశాల నిర్వాహకుడిపై విచారణ

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం మండలం దావాజీగూడెంలో ఓ ప్రైవేట్ మానసిక దివ్యాంగుల పాఠశాల, డీఎడ్ కళాశాల నిర్వాహకుడు ఎస్.వెంకట్రావుపై ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామస్థుడు లంకపల్లి ఎంకోజి చేసిన ఫిర్యాదు మేరకు ఆయా పాఠశాల, కళాశాలలను గుడివాడ డీవైఈవో నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ శనివారం విచారణ చేపట్టింది. ఫిర్యాదుదారుడు, నిర్వాహకుల నుంచి పూర్తి వివరాలు సేకరించిన కమిటీ సభ్యులు డీఈవోకు నివేదిక సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా ఓ ఉపాధ్యాయ సంఘ నాయకుడు, వ్యాయామోపాధ్యాయుడితో కలిసి విద్యాశాఖ ఉన్నతాధికారి తమకు ఎటువంటి సంబంధం లేని ఏలూరు జిల్లా వ్యక్తితో ఫిర్యాదు చేయించి వేధింపులకు పాల్పడుతున్నట్లు ఎస్.వెంకట్రావు ఆరోపించారు. విద్యాశాఖలో సీఎంఆర్‌టీగా పనిచేస్తున్న వెంకట్రావును సర్వీస్ నుంచి తొలగించిన సంగతి తెలిసిందే.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

కలిదిండి, న్యూస్‌టుడే: నిజాయతీగా జీవించి దేశ ప్రగతికి బాటలు వేయాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కలిదిండి మేనేజర్ పి.ప్రవీణ్‌సాగర్ అన్నారు. జాగురుకత అవగాహన వార్షికోత్సవంలో భాగంగా పేటకలిదిండిలోని ప్రాథమిక పాఠశాలలో ‘అవినీతి’ అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు.

తెదేపాలో చేరిక



మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం కానుకొల్లు వైకాపా గ్రామ పార్టీ అధ్యక్షుడు విష్ణుమూర్తుల శ్రీను తెదేపాలో చేరారు. కూటమి నాయకులు చాపారాల దుర్గాప్రసాద్ శనివారం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అయిదేళ్లుగా వైకాపాకు ఎనలేని సేవలందించినా కార్యకర్తలను వైకాపా పట్టించుకోలేదని ఆరోపించారు. కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉండే తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీలో చేరినట్లు వివరించారు. మాజీ సర్పంచి గూడవల్లి కోటేశ్వరరావు, రాయగిరి రాము, మరడాని సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సత్వర సేవలు అందించాలి: ఎంపీడీవో

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధులతో సమన్వయంగా పనిచేస్తూ గ్రామాల్లో సమస్యలను పరిష్కరించి ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఎంపీడీవో ఆర్.ఫణీంద్ర అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం మండల, గ్రామ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనుల నిర్వహణలో అలసత్వం వహించొద్దని, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తూ సురక్షిత తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈవోపీఆర్డీ వి.కొండలరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పాదుల తొలగింపు

ఈనాడు కథనాలకు స్పందన

చాట్రాయి, న్యూస్‌టుడే: చాట్రాయి ప్రధాన రహదారిలో రక్షిత మంచినీటి పథకం పక్కనున్న విద్యుత్తు పరివర్తకం చుట్టూ పెరిగిన తీగ జాతి పాదులను ట్రాన్స్‌కో సిబ్బంది తొలగించారు. ‘కంచె లేక రక్షణ కరవై’ శీర్షికన ‘ఈనాడు’లో ఈ నెల 11న ప్రచురితమైన కథనానికి ఏఈ సంజయ్ స్పందించారు. సిబ్బందితో తీగలను తొలగింపజేశారు. త్వరలో రక్షణ కంచె ఏర్పాటు చేస్తామన్నారు.

పిచ్చి మొక్కల.. **ముదినేపల్లి, న్యూస్‌టుడే:** వణుదుర్రు సచివాలయం ఎదురుగా ఉన్న విద్యుత్తు పరివర్తకం వద్ద పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగిపోవడంతో పాటు, స్తంభాలు, తీగలకు పాదులు అల్లుకుపోవడంపై శనివారం ‘ఈనాడు’లో ‘ఎగబాకిన నిర్లక్ష్యం.. పొంచి ఉన్న ప్రమాదం’ శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన విద్యుత్తు ఏఈ బి.పూర్ణచంద్రరావు సిబ్బందిని పంపి వాటిని తొలగింపజేశారు.

సందడిగా ఉరుసు ఉత్సవం



ముదినేపల్లి, న్యూస్‌టుడే: సంకర్షణపురంలోని హజ్రత్ మీర్ హుసేన్ అవులియా వారి ఉరుసు (సందల్) ఉత్సవం శనివారం సందడిగా నిర్వహించారు. పీర్ల చావిడి నుంచి దర్గా వరకు పీర్లను ఊరేగింపుగా తీసుకెళ్లారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు అబ్దుల్ రహీమ్, ఎస్‌కే ఖలీల్, అబ్దుల్ కలాం, కోఆప్షన్ మాజీ సభ్యుడు మజీద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదుకు దరఖాస్తు చేయించాలి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని తెదేపా నాయకుడు ఆరేపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆగిరిపల్లిలో ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ-2025 ఎన్నికల ఓటు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. అర్హత కలిగిన వారందరితో నవంబర్ 6లోగా ఓటు నమోదు చేయించాలని సూచించారు. విక్టర్‌బాబు, నరసయ్య, శ్రావణ్, శేషగిరిరావు, ఏసుపాదం పాల్గొన్నారు.